తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం 24 జూలై 2026
పేజీలు : 8
Follow :

# ఆదమరిస్తే అంతే సంగతులు!

○వంతెన కుంగి నరక పాయనికి దారి చూపిస్తున్న వైనం? ○వానొస్తే ఊళ్ళకు దారి ఇవ్వని వంతెన అంటూ విమర్శలు! ○ఊరిలో కథానాయకులు సైతం పట్టించుకోని పరిస్థితి? ○పత్రిక లకు ఫోజులు తప్ప పని చెయనీ ప్రజాప్రతినిధులు! ○ఎమ్మెల్యే సారు జార కొంచం చూడండి సారు.?



**అన్నపురెడ్డిపల్లి జులై 23 (జనంసాక్షి)**
అన్నపరెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం నుండి కట్టుగూడెం వెళ్లే ప్రధాన రహదారిలో గల లో లెవెల్ బ్రిడ్జి వంతెన పొంగి నెలలు గడుస్తున్న పట్టించుకున్న నాథుడు కరువయ్యాడు. ఇటువంటి రహదారి నుండి ప్రతిరోజు వందలాది మంది రైతులు తమ పంట పొలంలో పనులు కొసం ఉదయం నుంచి సాయంత్రం వరకూ రాక పొకలు కొనసాగిస్తూంటరు. ఇటువంటి సందర్భంలో ఆదమరిస్తే అంతే సంగతులు అన్నట్లుగా వంతెన పొంగిపోయి నరకపయానికి దారి చూపిస్తున్నట్లుగా కనిపిస్తుందని వాన వస్తే రెండు ఊర్ల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న సందర్భాలు అనేకంగా ఉన్నాయని ఊరిలో కథానాయకుడు ఎందరో ఉన్న సమస్యలను పట్టించుకునే పరిస్థితి కనుమరుగయ్యాయని పత్రికలకు ఫోజులు ఇవ్వటమే తప్ప పనిచేసిన ప్రజాప్రతిని లేరని అయ్యా ఎమ్మెల్యే సార్ జరంత ఈ వంతెనని చూడండి అంటూ అబ్బుగూడెం గ్రామస్తులు మరియు కట్టుగూడెం గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటునుంచి వెళ్లే పాదరక్షకులకు గాని వాహనదారులు గాని చీకటి పడితే ఏదో ప్రమాదానికి గురయ్యే అవకాశం 100% ఉన్నప్పటికీ తమ పనులు వాయిదాలు వేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి ఇటువంటి వాటికి విముక్తి కలిగే విధంగా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

### రహదారులపై వాహనాలు
## అక్రమ పార్కింగ్ ప్రమాదం.. నేరం
**జిల్లా ఎస్పీ కె.నరసింహ**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రహదారులపై ఇష్టారాజ్యంగా, అక్రమంగా వాహనా లను పార్కింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని జిల్లా ఎస్పీ కె.నరసింహ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేస్తామని, జరి మానాలు తప్పవని స్పష్టం చేశారు.రహదారులపై ఎక్కడపడితే అక్కడ, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలపడం వల్ల తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, **మిగతా 2లో**

## విద్యుత్ షాక్‌తో బోరు మోటార్ మెకానిక్ దుర్మరణం



**చండూరు, జూలై 23 (జనంసాక్షి):**
విద్యుత్ షాక్‌కు గురై బోరు బావి మోటార్ మెకానిక్ అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన గురువారం చండూరు మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు లకినేనిగూడెం నివాసి షేక్ సయ్యద్ (38) (తండ్రి: మదర్ సాబ్) బోరు బావుల మోటర్లను తీసే మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం పుల్లెంల గ్రామానికి చెందిన బద్దుల స్వామి కి చెందిన బోరు మోటార్ రిపేర్ పని కోసం సయ్యద్ అక్కడికి వెళ్లాడు.మోటార్‌ను బయటకు తీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై సయ్యద్ తీవ్రంగా గాయంపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు సయ్యద్ అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు.సయ్యద్ మృతి వార్త తెలిసేసరికి ఆయన స్వగ్రామం లకినేనిగూడెంతో పాటు పుల్లెంలలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## ఇందుగులలో యథేచ్ఛగా నల్లమట్టి
# అక్రమ తరలింపు

○పోలీస్ స్టేషన్ ఎదురు నుంచే వెళ్తున్న భారీ టిప్పర్లు
○పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖలు
○అధికారుల తీరుపై వ్యక్తమవుతున్న తీవ్ర అనుమానాలు



**మాడుగులపల్లి జూలై 23 (జనం సాక్షి):**
మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో నల్లమట్టి అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది నిబంధనలకు విరుద్ధంగా కొందరు అక్రమార్కులు రాత్రి, పగలు తేడా లేకుండా భారీ టిప్పర్లలో నల్లమట్టిని తోడేస్తూ రూ.లక్షలు ఆర్జిస్తున్నారు అధికారుల కళ్లముందే ఈ దందా సాగుతున్నా, తమకేమీ **మిగతా 2లో**





## వసతి గృహాల్లో విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి
### మంత్రి కొండా సురేఖ

**యాదగిరిగుట్ట ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

**యాదగిరిగుట్ట జూలై 23 (జనంసాక్షి):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భం గా వసతి గృహంలోని విద్యార్థినుల విశ్రాంతి గదులు, భోజనశాల, వంటగది, నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, నూనె తదితర వంట సరుకులు, కూరగాయల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత, విద్యుత్ సదుపాయం, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.విద్యార్థులకు అందుతున్న ఆహారం నాణ్యత, వసతి, తాగునీరు, పారిశుధ్యం, విద్యా వాతావరణం, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, సురక్షితమైన వసతి కల్పించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, విద్యార్థినుల ఆరోగ్యం, విద్య, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు అందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునే వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి-కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.విద్యార్థులు ఉన్నత ఆశయాలతో చదివి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని అన్నారు.తనిఖీలో భాగంగా ముందుగా కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, వెజిటబుల్ రూమ్, బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు నిల్వ చేసే గదులను పరిశీలించారు.సరుకుల నిల్వ విధానం, పరిశుభ్రత, నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కూరగాయలను, సరుకులను నాణ్యత దెబ్బతినకుండా వెలుతురు తగిలే విధంగా ఎత్తైన ప్రదేశంలో భద్రపరచాలని, గుడ్లను ఎక్కువ కాలం నిల్వ చేయకుండా అవసరానికి అనుగుణంగా స్టాక్ పెట్టుకోవాలని సూచించారు.వంటశాల, భోజనశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.అనంతరం పదవ తరగతి గది పరిశీలించిన జిల్లా కలెక్టర్, విద్యార్థులకు కొద్దిసేపు



హిందీ పాఠాన్ని బోధించారు.విద్యార్థులతో మమేకమై పాఠ్యాంశాలపై అవగాహన కల్పిస్తూ, చదువుపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.కంప్యూటర్ ల్యాబ్, ప్లేగ్రౌండ్‌ను పరిశీలించారు.విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కంప్యూటర్ పరిజ్ఞానంలో కూడా అభివృద్ధి సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్లేగ్రౌండ్‌ను విస్తరించాలని విద్యార్థులు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను



తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత సంతృప్తికరంగా ఉందని తెలిపారు. మెస్ కమిటీలు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ప్రతిరోజు స్టాక్ వివరాలను నమోదు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచిన నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే 15 రోజులలో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్.పద్మ, వైస్ ప్రిన్సిపాల్,టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్ కి నిరసనగా ధర్నా,రాస్తారోకో

## కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి: కత్తి రవీందర్ రెడ్డి

**నాంపల్లి, జూలై 23(జనంసాక్షి)**
నీట్ విద్యార్థులకు మద్దతుగా, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ నాంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ, ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం, భాష్పవాయువు ప్రయోగించడం దురదృష్టకరమని విమర్శించారు. విద్యార్థులకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.జంతర్ మంతర్ వద్ద తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్న విద్యార్థులపై అక్రమ కేసులు నమోదు చేసినందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే పదవి



నుంచి తప్పుకోవాలని కోరారు.ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులపై అణచివేత ధోరణి కొనసాగితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి, గాలెంక వినోద్ కుమార్, బట్టు జగన్, నేతల కొండలు, బేగరి గిరి, మెగావత్ చిట్టి శ్రీనివాస్ నాయక్, జాన్ తండా సర్పంచ్ వెంకన్న నాయక్, మేకల రమేష్ యాదవ్, బత్తుల వంశీ, సుదనబోయిన శ్రీను, ఈద శేఖర్, కాశీమల్ల గోవర్ధన్, కోరే యాదయ్య, మాజీ ఎంపీటీసీ పంతునాయక్, గిరి వెంకటయ్య, వీరమల్ల సందీప్, పానుగంటి వెంకటయ్య గౌడ్, సాయిలు గౌడ్, గాదేపాక నాగరాజు, బిరుదోజు యాదమ్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు వీరమల్ల శైలజ, మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై వాహనాలు అక్రమ పార్కింగ్ ప్రమాదం.. నేరం

## జిల్లా ఎస్పీ కె.నరసింహా

ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం వల్ల రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులు గమనించక ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.రోడ్డుపై అక్రమ పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదం జరిగి ఎవరైనా మరణిస్తే లేదా గాయపడితే, దానికి కారణమైన వాహనదారులకు నూతన చట్టాల ప్రకారం 10 సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు భారీ జరిమానా కూడా తప్పదని స్పష్టం చేశారు.ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా మెలగాలని, రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని కోరారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా పోలీసులు చేపట్టే తనిఖీలకు, చర్యలకు ప్రజలు, వాహనదారులు సహకరించాలని కోరారు.

# ఇందుగులలో యథేచ్ఛగా నల్లమట్టి అక్రమ తరలింపు

పట్టనట్లు వ్యవహరించడంపై స్థానికుల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

**ఠాణా ఎదురుగానే రవాణా.. అయినా నో రెస్పాన్స్!**
మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా నుంచే ప్రతిరోజూ పదుల సంఖ్యలో నల్లమట్టి టిప్పర్లు రాకపోకలు సాగిస్తున్నాయి అయినా ఏ ఒక్క అధికారి కూడా వీటిని అడ్డుకున్న దాఖలాలు లేవు మైనింగ్ అనుమతులు (పర్మిట్లు) లేకుండా, ప్రభుత్వ ఖజానాకు రావలసిన రోయల్టీకి భారీగా గండి కొడుతూ ఈ దందా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి అధికారుల మామూళ్ల మత్తు వల్లే ఈ అక్రమ రవాణాకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు

**ధ్వంసమవుతున్న రోడ్లు - భయంలో ప్రజలు**
పరిమితికి మించి (ఓవర్‌లోడ్) నల్లమట్టితో వెళ్తున్న భారీ వాహనాల ధాటికి ఇందుగుల గ్రామంతో పాటు మండలంలోని రహదారులు పూర్తిగా ధ్వంసమవుతున్నాయి టిప్పర్ల అతివేగం, ధూళి వల్ల నిత్యం ప్రయాణికులు, గ్రామస్తులు నరకం చూస్తున్నారుఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు

**కలెక్టర్, ఎస్పీ స్పందించాలి**
ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) తక్షణమే జోక్యం చేసుకుని ఇందుగులలో సాగుతున్న నల్లమట్టి అక్రమ తరలింపును అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు అక్రమ దందాకు సహకరిస్తున్న అధికారులపై, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సూర్యాపేటకు బుల్లెట్ రైల్వే లైన్ సాధించే వరకు పోరాడాలి

**సూర్యాపేట(జనంసాక్షి) :**
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన శంషాబాద్ సూర్యాపేట చెన్నై బుల్లెట్ రైల్వే కారిడార్‌ను అమలు చేసే వరకు రాజకీయాలకు అతీతంగా పోరాటం కొనసాగించాలని ఎంసీపీఐయుకేంద్ర కమిటీ సభ్యుడు వరికుప్పల వెంకన్న పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో షేక్ నజీర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో



ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మిర్యాలగూడ మాజీ ఎంపీ భీమిరెడ్డి నరసింహారెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి పార్లమెంట్‌లో పోరాడి బీబీనగర్ నడికుడి రైల్వే మార్గాన్ని సాధించారని గుర్తు చేశారు.అలాగే శ్రీరాంసాగర్ రెండో దశ కాలువ కోసం కూడా కృషి చేశారని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అనేక మంది రైల్వే మంత్రులు, ఎంపీలు మారినా సూర్యాపేటకు రైల్వే లైన్ సాధించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన శంషాబాద్ సూర్యాపేట చెన్నై రైల్వే కారిడార్‌ను అమలు చేసి, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సూర్యాపేటకు బుల్లెట్ రైల్వే లైన్ వచ్చే వరకు ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు ఏపూరి సోమన్న, శ్రీనివాస్, నలుగురి రమేష్, కందుకూరి మహేష్, వేముల పెదనర్సయ్య, బచ్చు కోటయ్య, మోరపాక ఉగ్రయ్య, లింగంపల్లి రాజు, ఓంకార్, శ్రీరామోజు ఉమేష్, వైభవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న 'జైల్ బరో' ను జయప్రదం చేయాలి-సీపీఎం

**హుజూర్‌నగర్, జూలై 23 (జనంసాక్షి)**
కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆగస్టు 10న జరిగే 'జైల్ బరో' ఉద్యమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు పిలుపునిచ్చారు. గురువారం హుజూర్‌నగర్ అమరవీరుల స్మారక భవనంలో పల్లె వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సీఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లు 2025, విత్తన చట్ట సవరణలతో కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తోందని ఆరోపించారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం, ఉపాధి హామీ చట్టం పేరు మార్పు, అంతోదయ పథకంలో 35 కిలోల బియ్యాన్ని 7



కిలోలకు తగ్గించే ప్రతిపాదనలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను, రైతు సంఘం నేత దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం నేత పోసనబోయిన హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలి: డీ ఈ ఓ వాసంతి



**పినపాక, జూలై 23 (జనం సాక్షి):** ఉపాధ్యాయులు తాము శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల నుంచి మంచి ఫలితాలు రాబట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి వాసంతి సూచించారు. ఈ మేరకు గురువారం ఆమె పినపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఇన్ సర్వీస్ ఇంటిగ్రేటెడ్ టీచర్స్ ట్రైనింగ్ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకుంటున్న అంశాలపై పలు ప్రశ్నలు అడిగి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. శిక్షణ జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన డి ఈ ఓ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి టి. మాధవరావు, ఆర్ పి లు రాజేశ్వరరావు, కృష్ణయ్య, బాబురావు, షాలిని, సీఆర్పీలు పాల్గొన్నారు.

## కస్నా తండాలో విద్యుత్ మీటర్ వైర్లు చోరీ



**ఖమ్మం రూరల్, జూలై 23 (జనం సాక్షి )** ఖమ్మం రూరల్ మండలంలోని కస్నా తండాలో వైరు దొంగలు మరోసారి రెచ్చిపోయారు. రాత్రి వేళల్లో వ్యవసాయ బోర్లకు అమర్చిన విద్యుత్ మీటర్ వైర్లను అపహరించి తొమ్మిది మంది రైతులకు సుమారు రూ.72 వేల మేర నష్టం కలిగించారు. వ్యవసాయ సీజన్లో వరుస చోరీలతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బాధితులు అజ్మీరా హరిబాబు, దేవరకూడా రామనాథ్, అవిరేని వెంకన్న, అవిరేని వెంకటేశ్వర్లు, అవిరేని వీరభద్రం, భూక్యా నాథం, వలల లక్ష్మణ్‌స్వామి, అవిరేని నారాయణ, అవిరేని నాగరాజులు ఆకేరు పరివాహక ప్రాంతంలో సాగు చేస్తున్నారు. పంటలకు నీరందించే విద్యుత్ మోటార్లకు అమర్చిన మీటర్ వైర్లనే లక్ష్యంగా చేసుకుని దుండగులు చోరీకి పాల్పడినట్లు రైతులు తెలిపారు. ఆకేరు పరివాహక ప్రాంతం నిర్మానుష్యంగా ఉండడం, రాత్రి వేళల్లో జన సంచారం లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని వైరు దొంగల ముఠా వరుసగా చోరీలకు పాల్పడుతున్నట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. ఇటీవల తనగంపాడు ప్రాంతంలోనూ ఇదే తరహా ఘటన చోటుచేసుకున్నట్లు చెబుతున్నారు.

## గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ యువకుడు మృతి

**టేకులపల్లి, జూలై 23(జనంసాక్షి):** తండ్రి మందలించాడని మనస్థాపానికి గురైన ఓ యువకుడు గడ్డి మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన సంఘటన జంగాలపల్లి గ్రామంలో జరిగింది. టేకులపల్లి మండలంలోని బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంకు చెందిన గంధసిరి రనదీప్ (18) అనే యువకుడు 10 వ తరగతి వరకూ చదువుకొని ఇంట్లో ఖాళీగా ఉండటంతో ఏదైనా పనికి వెళ్ళమని తన తండ్రి రమేష్ మందలించాడని మనస్థాపానికి గురై ఆవేశం లో ఈ నెల 21న ఏదో తెలియని గడ్డి మందు సేవించాడు. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు ఖమ్మం లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు బోడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రేమ పేరుతో మైనర్ విద్యార్థిని అపహరణ.. యువకుడిపై పోక్సో కేసు నమోదు..

**బూర్గంపహాడ్ జూలై 23 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి మైనర్ విద్యార్థినిని అపహరించిన ఘటనలో అశ్వాపురం మండలం కల్యాణపురం గ్రామానికి చెందిన ఈశ్వర్ అనే యువకుడిపై బూర్గంపహాడ్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఎస్ ఐ మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓ మైనర్ విద్యార్థిని బూర్గంపహాడ్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆమెను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి ఈశ్వర్ అపహరించినట్లు బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. కాగా, అపహరించిన అనంతరం యువకుడు మైనర్ బాలికను వివాహం చేసుకున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే, ఈ విషయంపై పోలీసులు అధికారికంగా ఎలాంటి నిర్ధారణ చేయలేదు.

## విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

### సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ డిమాండ్

**చంద్రుగొండ, జూలై 23( జనం సాక్షి) :** ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులపై కేంద్ర ప్రభుత్వం లాఠీచార్జి చేయడాన్ని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్.కే. ఉమర్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశంలో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని, ఈ సమస్యపై విద్యార్థులు చేపట్టిన ఉద్యమానికి సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే కేంద్ర ప్రభుత్వ వైఖరిని దేశ ప్రజలు, విద్యార్థులు, యువత, నిరుద్యోగులు ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి వారి కోటి వెంకట్రావు, ధరావత్ బాలు, ఈ. కిషన్, టి. భీముడు, బాలు, ధనంజయ్, శంకర్, రాఘవులు, పెద్ద వెంకన్న, కారం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ సంచలనం జనసందోహంగా మారిన మెగా ఉచిత వైద్య శిబిరం

**○కేటీఆర్ జన్మదినం సందర్భంగా రెడ్డిగూడెంలో భారీ ఉచిత వైద్య శిబిరం- ఘనంగా పుట్టినరోజు వేడుకలు ○ గిరిజనుల ఆరోగ్యమే ధ్యేయం: 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా మెగా హెల్త్ క్యాంప్! ○ రెడ్డిగూడెం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు.. ○పల్లెలు, తండాలను అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్‌దే: బీఆర్ఎస్ కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి., ○ప్రజాసేవే కేటీఆర్‌కు మేమిచ్చే అసలైన కానుక - కాసాని నాగ శేష పద్మ..**



**అశ్వారావుపేట జూలై 23,(జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినం (జూలై 24) సందర్భంగా, ఒక రోజు ముందుగానే గురువారం అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, వెన్నెల హాస్పిటల్ సౌజన్యంతో 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా భారీ ఉచిత వైద్య శిబిరాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. సేవే కేటీఆర్‌కు నిజమైన జన్మదిన కానుక అనే భావనతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ఏజెన్సీ ప్రాంత ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు, వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ భూక్యా ప్రసాద్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాసాని చంద్రమోహన్ సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

డాక్టర్ ఉదయ జ్యోతి (ఓఃబా, ఆఉూ), డాక్టర్ భూక్యా ప్రసాద్ రావు (ఓఃబా), డాక్టర్ చంద్రావతి (ఓఃబా), డాక్టర్ పూర్ణచంద్ (ఓఃబా) ఆధ్వర్యంలో వందలాది మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, పండ్లు పంపిణీ చేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు.రెడ్డిగూడెంతో పాటు సుద్దగోతులగూడెం, తోగ్గుడెం, తిరుమలకుంట, పాకాలగూడెం తదితర మారుమూల గిరిజన గ్రామాలు, తండాల నుంచి వందలాది మంది గిరిజనులు ఉదయం నుంచే శిబిరానికి తరలివచ్చారు. సాధారణంగా వైద్య సేవలు అందుబాటులోకి రావడం కష్టమైన ఈ ప్రాంత ప్రజలకు గ్రామంలోనే నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించడం పట్ల గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. వృద్ధులు, గర్భిణులు, చిన్నారులకు ప్రాధాన్యత ఇచ్చి వైద్య సేవలు అందించడంతో శిబిరం ప్రజల ప్రశంసలు అందుకుంది. శిబిరం ప్రాంగణం ప్రజల రాకతో జనసందోహంగా మారింది.అనంతరం నాయకులు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో బీఆర్ఎస్ పార్టీ కీలక నాయకుడు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి జుజ్జురపు శ్రీరామమూర్తి, మాజీ టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, సీనియర్ నాయకుడు బిర్రం వెంకటేశ్వరరావు విశేష కృషి చేశారు.

**పల్లెల దశాదిశా మార్చిన నాయకుడు కేటీఆర్ : డాక్టర్ ఉదయ జ్యోతి (బీఆర్ఎస్ కౌన్సిలర్):**

ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్, వైద్యురాలు డాక్టర్ ఉదయ జ్యోతి మాట్లాడుతూ. మా ప్రియతమ నాయకుడు, మాజీ మంత్రి కేటీఆర్ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి అనే రెండు అంశాల్లో కేటీఆర్ చూపించిన చొరవ అసాధారణం. ఎక్కడో మారుమూల విస్మరణకు గురైన పల్లెలను, తండాలను పంచాయతీలుగా మార్చి వాటి దశాదిశను మార్చిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్ళీ పరిస్థితులు మొదటికి వచ్చాయి. గ్రామీణ ప్రాంతాల్లో సరైన వైద్యం అందక, సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే కేటీఆర్‌కు ఎంతో ఇష్టమైన 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా, ప్రజల ముఖాల్లో చిరునవ్వులు నింపాలనే చిన్న ప్రయత్నంతో ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. రాబోయే రోజుల్లో ప్రతి నెలా ఇలాంటి మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, బీఆర్ఎస్ పార్టీ పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేస్తున్నాం" అని అన్నారు.

**ప్రజాసేవే కేటీఆర్‌కు మేమిచ్చే అసలైన కానుక కాసాని నాగ శేష పద్మ:**

ఏజెన్సీ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చూస్తామని బీఆర్ఎస్ కీలక నాయకురాలు కాసాని నాగ శేష పద్మ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... "మా ప్రియతమ నాయకుడు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ మారుమూల గిరిజన గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇక్కడి గిరిజన ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు అందక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వారికి నాణ్యమైన వైద్య సేవలు, ఉచిత మందులు మరియు పండ్లు అందించడమే కేటీఆర్‌కు మేము ఇచ్చే బెస్ట్ బర్త్‌డే గిఫ్ట్. ప్రజా సేవ ద్వారానే పార్టీని గ్రామీణ స్థాయిలో మరింత బలోపేతం చేస్తాం" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డి.కె.ఎమ్. మహిపాల్, కోటగిరి సీతారామస్వామి, రావు జోగేశ్వరరావు, జూపల్లి రమణరావు, జుజ్జురు వెంకన్నబాబు, మోహన్ రెడ్డి, సంక ప్రసాద్, చిన్నశెట్టి నరసింహం, చందా లక్ష్మీనర్సయ్య, గూడవర్తి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు నారం రాజశేఖర్, సాధు జ్యోత్స్న, రఘురాం, ఆరేపల్లి గోవింద్, మోటూరి మోహన్, పానుగంటి లక్ష్మణరావు, రెడ్డిమల్ల నాగయ్య, బోల్లుకొండ చెన్నారావు, ఉమ్మల శ్రీనివాస్ రెడ్డి, కునుసోత్ నవీన్, శ్రీను, అప్పారావు, ఏసు, గంగాధర్, తగరం హరి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.మారుమూల గిరిజన గ్రామాల ప్రజలకు వారి గ్రామంలోనే నిపుణుల వైద్య సేవలు అందించిన బీఆర్ఎస్ నాయకులు, వైద్య బృందానికి స్థానిక గిరిజనులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఇలాంటి సేవా కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తే మా వంటి పేద గిరిజన కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుంది" అని వారు ఆనందం వ్యక్తం చేశారు.

# పెండింగ్ చలనాలు వెంటనే చెల్లించాలి: డి.ఎస్.పి రవీందర్ రెడ్డి

○సుమారు రూ.69146 పెండింగ్ చలనాలు చెల్లింపు.. ○హెల్మెట్ సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడపరాదు.

○ వాహన కాగితాలు,బీమా లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు..





మణుగూరు, జూలై 23 (జనంసాక్షి): వాహనాలపై పెండింగ్లో ఉన్న చలనాలను వెంటనే చెల్లించాలని మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డిఅన్నారు.గురువారం మణుగూరు అంబేద్కర్ సెంటర్ లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు మణుగూరులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. వాహన చోదకులు ఎలాంటి రక్షణ లేకుండా వాహన కాగితాలు, ఇన్సూరెన్స్, లైసెన్స్ లేని వాహనాలు నడుపుతున్నారు. మీ జీవితం మీ చేతుల్లోనే హెల్మెట్ , సీటు బెల్ట్ లేకుండా వాహనం నడపరాదు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సంబంధిత వాహనానికి ఇన్సూరెన్స్, వాహన కాగితాలు తప్పనిసరి, కాలం చెల్లిన, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపటం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే వారికి ఎలాంటి నష్టపరిహారం లభించదు.అలాగే మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు 155 ,కార్లు 25 ఆటో ,ట్రాలీ 5 లారీలు 8 పట్టుకున్నారు. సుమారు రూ.69146 పెండింగ్ చలనాలు చెల్లించారు.రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ పి నాగబాబు ఎస్ఐ నగేష్ రాహూస్, ఏఎస్ఐ భాస్కర్, పోలిష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

- స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ డైరెక్టర్



**భద్రాచలం జూలై 23 (జనంసాక్షి)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. స్వామి వారి కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, యజ్ఞోపవీతదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అలాగే స్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ డైరెక్టర్ హన్మంతరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో బలిపీఠం వద్ద నమస్కరించి అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చివరగా వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేయగా, దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

# ఢిల్లీలో ఉద్యమిస్తున్న యువతపై మోడీ నియంతృత్వ వైఖరిని ఖండించండి

- ○ విద్యార్థులపై లాఠీ చార్జీ చేసిన ఢిల్లీ పోలీస్ ల అమానుష హింసను ఖండించండి
- ○ఢిల్లీలో ఆందోళన చేస్తున్న యువత విద్యార్థులకు మద్దతుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పి వై ఎల్
- ○యువత పై జరిగిన హింసకు బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ
- ○విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి
- ○ పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు

**కామేపల్లి,జూలై 23 (జనంసాక్షి):**

నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని,ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి యువతపై విచక్షణరహితంగా దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం కార్యదర్శి వర్గ సభ్యులు పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ డిమాండ్ చేశారు గురువారం స్థానిక కామేపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, పివైఎల్ ఆధ్వర్యంలో ఢిల్లీలో విద్యార్థి యువకుల పైన జరిగిన దాడిని నిరసిస్తూ నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ ఈ దేశ భవిష్యత్తు కోసం,ముఖ్యంగా విద్యా వ్యవస్థలో పోయిన మార్పులు తీసుకురావాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న యువతరం, విద్యార్థులు దేశ ప్రజలకు ఆదర్శనీయమన్నారు.నీట్ పరీక్షల లీకేజీలపై ప్రధానంగా యువతరం విద్యార్థులు 23 రోజులుగా ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వివరిస్తుందన్నారు. అసమర్థ ఉన్న బిజెపి కేంద్ర ప్రభుత్వం విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని,నీట్ పరీక్షల లీకేజ్ ప్రధాన దోషులైన వారిని శిక్షించాలని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నష్టపలేరు అందించాలని ప్రధానమైన డిమాండ్స్ తో ఉద్యమిస్తుంటే నియంత పాలన కొనసాగిస్తున్న ప్రధానమంత్రి మోడీ ఏ మాత్రం స్పందించకుండా మొద్దు నిద్ర పోతున్నారన్నారు. సైంటిస్ట్,సామజికవేత్త సోనమ్ వాంగ్ చుక్ నిరాహార దీక్ష చేస్తున్న ఏ మాత్రమూ స్పందించకుండా దుర్మార్గంగా అరెస్టు చేశారన్నారు. దీనితో ఆగ్రహించిన విద్యార్థులు యువతరం పెద్ద ఎత్తున ఢిల్లీని చుట్టూ ముట్టారన్నారు. శాంతియుతంగా గాంధేయ మార్గంలో ఆందోళన చేస్తున్న యువతరం విద్యార్థులపై ప్రభుత్వం పోలీసులు ప్రేరేపించి లాఠీ చార్జీ బాసవాయిలు తూటాలు ఉపయోగించి విద్యార్థులను గాయాలు చేశారన్నారు. విద్యార్థిలను సైతం వదిలిపెట్టకుండా ప్లాట్లతో చావగొట్టి వాళ్ళ నేర ప్రవృత్తిని బయట పెట్టుకున్నరన్నారు. ఇప్పుడు దేశ ప్రజల ప్రధాన డిమాండ్ విద్యామంత్రి కాదు ప్రధానమంత్రి సైతం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. ఇప్పుడు ఒక్క ఢిల్లీ కాదు అనేక ప్రధానమైన పట్టణాల్లో యువతరం విద్యార్థులు ఆందోళనకు దిగి ప్రభుత్వం వ్యతిరేకంగా పోరాడుతున్నారన్నారు.యువతరం స్ఫూర్తిని తీసుకొని దేశ ప్రజలందరూ ఐక్యంగా పోరాటం చేసి కేంద్ర ప్రధానమంత్రి మోడీని గద్దతించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ ఉద్యమంలో ప్రాణాలు విడిచిన విద్యార్థినికి నివాళులర్పించి ఆమె మరణం బాధకరం అని,మన ఉద్యమానికి ఆ విద్యార్థిని ఇచ్చిన స్ఫూర్తితో ఆమె బాటలు అందరూ యువతరం పోరాటం చేయాలని గెలిచే వరకు నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు జూలై 24న విద్యార్థి సంఘాలు నిర్వహించే విద్యాసంస్థల బంద్ ను ఎన్ వి రాకేష్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు ఈ బందుకు విద్యార్థులు యువత,ప్రజలు మేధావులు, తల్లిదండ్రులు,ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎన్ వి రాకేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు గౌతం మహేష్ లోకేష్ విద్యా పరిమళా ప్రణయ్ చరణ్య తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల అభివృద్ధి పనులు పారదర్శకతతో నిర్వహించండి..

- సమగ్రాభివృద్ధి ప్రణాళికా పైలట్ ప్రాజెక్ట్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ, డీపీవో అనూష.

- పైలట్ ప్రాజెక్ట్ గ్రామంగా మల్లారం..

**పినపాక, జూలై 23(జనం సాక్షి):**

మండలంలోని మల్లారం గ్రామపంచాయతీని రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పైలట్ ప్రాజెక్ట్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ డీ పి ఓ అనూష గురువారం పరిశీలించారు. సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా జిల్లాలో మూడు గ్రామ పంచాయతీలను ఎంపిక అయ్యాయని, అందులో పినపాక మండలం మల్లారం గ్రామం ఎంపికైందని వారు వివరాలు వెల్లడించారు. గ్రామ సమగ్ర అభివృద్ధికి సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన పోర్టల్ లో నమోదు చేయబడతాయన్నారు. పోర్టల్ లో క్షేత్ర స్థాయిలో తలెత్తే సాంకేతిక సమస్యలను పరిశీలన చేసినట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ లో ఎంపికైన గ్రామాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక నిధులు మంజూరు చేయబడతాయన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం లో




పర్యటించారు. గ్రామంలో చేపట్టిన పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, పచ్చదనం, గ్రామాభివృద్ధి పనులు, పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సర్పంచి చందద్రావు,



సెక్రటరీ సంధ్యకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ సుధీర్ కుమార్, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీ ఓ శ్రీనివాస్, సెక్రటరీలు ఖాజా హుస్సేన్, తరుణ్, ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతులను అణచివేయడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం పార్టీ

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా - పారుపల్లి విజయకుమార్

మధిర, జూలై 23 (జనంసాక్షి):

ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని కేంద్ర బీజేపీ ప్రభుత్వం అక్రమంగా, అమానుషంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మధిరలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన ధర్నా నిర్వహించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పారుపల్లి విజయకుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై జరిగిన ప్రత్యక్ష దాడి అని తీవ్రంగా ఖండించారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, పేపర్ లీకేజీలు, ధరల పెరుగుదల, అవినీతి వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే రాహుల్ గాంధీపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అరెస్టులు, బెదిరింపులు, తప్పుడు కేసులతో ప్రతిపక్షాల గొంతును నొక్కేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, కానీ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజల పక్షాన నిలబడి రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి భారతీయుడి బాధ్యత అని, అధికార అహంకారంతో వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోనధని కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, సూరంశెట్టి కిషోర్, మిర్యాల



వెంకటరమణ గుప్తా, పాటిబండ్ల సత్యంబాబు, దుంప వెంకటేశ్వర రెడ్డి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మధిర మండల గ్రామ సర్పంచులు, మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎల్ నినో ప్రభావం, వర్షాభావ

# పరిస్థితులపై గ్రామసభ

**కల్లూరుజులై 23(జనం సాక్షి)**

ఎల్ నినో ప్రభావం వర్షాభావ పరిస్థితులు పంటల సాగు విషయంలోప్రత్యామ్నాయ ఏర్పాట్లుపై పేరువంచ, ముగ్గ వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయలలో ఆయా పంచాయతీల సర్పంచుల అధ్యక్షతన ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సర్పంచులు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న దృష్ట్యా ఖరీఫ్ సీజన్లో తక్కువ నీటి వినియోగంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. రైతులకు, ప్రజలకు వ్యవసాయ రంగం లో, పశు పోషణ లో తీసుకోవలసిన జాగ్రత్తలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచులు కీసర నిర్మల మోహన్ రెడ్డి, వడ్లముడి బేబీ స్వరాజ్యం ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ, సురేశ్ బాబు,వెటర్నరీ, ఏఈ ఐబీ , ఏఈఓ, ఏ ఈ ట్రాన్స్కో, పంచాయితీ కార్యదర్శులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఈ ఏడాదే మధిర ఇంజనీరింగ్ కాలేజీ అడ్మిషన్లు

#### తాత్కాలికంగా పాలిటెక్నిక్ కళాశాలలో క్లాసులు నిర్వహణ

#### నిర్ణయం తీసుకున్న సాంకేతిక విద్యాశాఖ

**మధిర, జూలై 23 (జనంసాక్షి):**



మధిరకు మంజూరైన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ ఏడాది నుంచే అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించేందుకు ప్రభుత్వం అవసరమైన ప్రక్రియను సాంకేతిక విద్యాశాఖ ప్రారంభించింది. అయితే ప్రస్తుతం మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తాత్కాలికంగా ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించే అంశంపై బుధవారం నిర్ణయం తీసుకుంది. కొత్తగా మంజూరైన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో కోర్సులు, ఫ్యాకల్టీ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఉన్నత విద్యామండలి కార్యదర్శి డాక్టర్ వెంకటేష్ ఛైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో జేఎన్‌టీయూహెచ్ నామినీతో పాటు ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాల నుంచి ముగ్గురు సభ్యులు ఉంటారు. మధిర ఏడాది ఏఏ శాఖల్లో తరగతులు నిర్వహించేది పరిశీలించి రోజుల్లోనే తేలుస్తారు. మొదటి సంవత్సరం తాత్కాలికంగా ఈసీఈ, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో తరగతులు ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిరకు ఇంజనీరింగ్ కళాశాల కావాలంటూ ఇటీవల పదే పదే రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారుల వద్ద ప్రస్తావించిన విషయం తెలిసిందే. అందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి మధిరకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తూ ఇటీవల ప్రకటన చేశారు. ఆ తర్వాత ఇటీవల 19న కళాశాల ఏర్పాటుకు జీఓ విడుదల చేశారు. ఈ ఏడాదే అడ్మిషన్లు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.

### బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నేడు రౌండ్ టేబుల్ సమావేశం

#### - కరపత్రాలను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నాయకులు.

**భద్రాచలం జూలై 23 (జనంసాక్షి)**



కొత్తగూడెంలో నేడు పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీంబర్స్మెంటుపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, ఇందుకు సంబంధించిన కరపత్రాలను గురువారం భద్రాచలంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్మెంటు బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. నేడు కొత్తగూడెంలో జరిగే సమావేశంకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ ఏనుగులు రాకేశ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కీసర యువరాజు, కొలిపాక శివ, ఇమంది నాగేశ్వరరావు, సుదీర్ పాల్గొన్నారు.

# భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలి..

## - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేష్‌కు భద్రాచలం బార్ అసోసియేషన్ వినతి..

**భద్రాచలం జూలై 23 (జనంసాక్షి)**

భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు, స్థానిక ప్రజలు, కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు భద్రాచలంలో వెంటనే అదనపు సెషన్స్ కోర్టు లేదా అసిస్టెంట్ సెషన్స్ కోర్టును ఏర్పాటు చేయాలని కోరుతూ భద్రాచలం బార్ అసోసియేషన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేష్‌కు వినతిపత్రం సమర్పించింది. సారపాకలోని ఐటీసీ? పీఎస్‌పీడీని సందర్శించిన సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు భద్రాచలం ఏజెన్సీ ప్రాంత చారిత్రక, న్యాయపరమైన నేపథ్యాన్ని వివరించారు. బ్రిటిష్ పాలన కాలం నుంచే ఈ ప్రాంతం ప్రత్యేక చట్టాల పరిధిలో ఉండి, గిరిజనులు, స్వదేశీ ప్రజలు అధికంగా నివసిస్తున్నారని తెలిపారు. వీరికి ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, మాండలికాలు ఉన్నాయని పేర్కొన్నారు. 2004కు ముందు షెడ్యూల్డ్ డిస్ట్రిక్ట్స్ యాక్ట్?1874 ప్రకారం పాత క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సి ఆర్. పిసి 1898) అమలులో ఉండేదని, అనంతరం సద్గురు ప్రసాద్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు మేరకు సి ఆర్. పిసి. 1973 అమల్లోకి రావడంతో భద్రాచలంలో జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పడి ప్రస్తుతం పనిచేస్తోందని వివరించారు. తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రస్తుతం భద్రాచలం, మణుగూరు పోలీసు సబ్‌డివిజన్ల



పరిధిలోని సుమారు 600కు పైగా సెషన్స్ కేసులు కొత్తగూడెం సెషన్స్ కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అన్ని కేసులు కొత్తగూడెంలోనే విచారణకు రావడం వల్ల గిరిజనులు, సామాన్య కక్షిదారులు తీవ్ర ఆర్థిక భారం, ప్రయాణ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ స్ఫూర్తికి అనుగుణంగా ఏజెన్సీ ప్రాంత భౌగోళిక పరిస్థితులు, గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్తగూడెం కోర్టులపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టును ఏర్పాటు చేయాలని లేదా కొత్తగూడెం నుంచి ఒక సెషన్స్ కోర్టును భద్రాచలానికి మార్చాలని కోరారు. 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ డిమాండ్‌పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని వినతిపత్రంలో అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాదులు గుడపర్తి నాగరాజు, షేక్ అక్తర్, పసుపులేటి రాంబాబు, పేరాల నాగరాజు, విజ్జగిరి రవితేజతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే జారే

**దమ్మపేట జులై 23 (జనం సాక్షి):**

దమ్మపేట మండలంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్,తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల మండల స్థాయి ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ టీచర్స్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ, సామర్థ్యాధారిత బోధన,విద్యార్థి కేంద్రిత అభ్యాసం,సమర్థవంతమైన తరగతి గది నిర్వహణ వంటి అంశాల్లో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడంలో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అలాగే దమ్మపేట మండలంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు నాణ్యమైన ఆహారంతో పాటు ప్రశాంతమైన వాతావరణంలో శిక్షణ అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ఇలాంటి అనుకూల



వాతావరణంలో నిర్వహించే శిక్షణా కార్యక్రమాలు ఉపాధ్యాయులు మరింత ఏకాగ్రతతో నేర్చుకుని, బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి దోహదపడతాయని తెలిపారు. జూలై 21 నుంచి 23 వరకు నిర్వహిస్తున్న స్పెల్?1 శిక్షణ కార్యక్రమంలో దమ్మపేట మండలానికి చెందిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని ఆధునిక బోధనా పద్ధతులు,ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ, సామర్థ్యాధారిత బోధన, సమర్థవంతమైన తరగతి గది నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి దమ్మపేట మండల విద్యాధికారి (ఎంఈఓ) పి.జగపతి కోర్స్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. మండల రిసోర్స్ పర్సన్స్ గా వి. రాంబాబు(గణితం),జె. ప్రభాకర్ (తెలుగు),వి. షరోని కుమారి (ఇంగ్లీష్), బి.రామ్‌సాగర్(జనరల్ సబ్జెక్ట్స్) శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలానికి చెందిన ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ శాంతియుత ధర్నా

**చంద్రుగొండ, జూలై 23( జనంసాక్షి):**
ఢిల్లీలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ చంద్రుగొండ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత ధర్నా నిర్వహించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ, అశ్వారావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నల్లమోతు వెంకటరమణ మాట్లాడుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, ప్రతిపక్షాల గొంతును అణచివేసే చర్యలను దేశ ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం



చేయడంతో పాటు భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్య నాయక్, తుమ్మలపల్లి సురేష్, దారం గోవిందరెడ్డి, ఇస్లావత్ కృష్ణవేణి, గూగులోతు బాబు, ధరావత్ రామారావు, ఫజల్ భక్ష్, బొర్రా సురేష్, కాశీ విశ్వనాథ్, సారేపల్లి శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల దమన కాండను ఖండించండి

## కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

ఖమ్మం కార్పొరేషన్, జూలై 23 (జనంసాక్షి )
జులై 20వ తేదీన కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర నిర్వహించిన నిరసన ప్రదర్శన పై కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఢిల్లీ పోలీసుల దమన కాండను సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. విచక్షణ రహితంగా విద్యార్థులపై లాఠీచార్జిని భాష్పా వాయు ప్రయోగించడం. శాంతియుతంగా తమ డిమాండ్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వ జవాబు దారితనాన్ని కోరిన విద్యార్థి సమూహం పై పోలీసులు గుండాల్లాగా విద్యార్థులపై విరుచుకుపడి దాడి చేశారు తలు పగలగొట్టారు శరీరాలను ఉనం చేశారు విద్యార్థులు విద్యార్థినిలు తేడా లేకుండా దాడి చేయడాన్ని దుర్మార్గంగా భావిస్తున్నాము .ఒక విద్యార్థిని ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతూది కొందరు విద్యార్థులు ఇప్పటికీ కనపడకపోవడం ఆందోళన కలిగిస్తుంది కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యా హక్కును కేంద్ర ప్రభుత్వం కనీస అభిప్రాయం లేకుండా తన ఆధిపత్యం లోకి తీసుకొని దేశవ్యాప్తంగా ఎన్టిఏ ఆధ్వర్యంలో నీటు పరీక్షను 2017 సంవత్సరంలో ప్రారంభించింది బలం బలహీన రాష్ట్రాల మధ్య కార్పొరేట్ ప్రభుత్వ విద్యాసంస్థల మధ్య పోటీని నిర్వహించి సామర్థ్యాన్ని నిరూపించుకోమన్నది 2015 నుండి ఇప్పటివరకు ఏడుసార్లు నీటు పేపర్ కుంభకోణాలకు గురైనది లక్షలాది విద్యార్థులపై తీవ్ర ప్రభావానికి గురి




చేసింది వందల మంది ఆత్మహత్యలు పురికొల్పింది కేంద్ర కృత నీటి పరీక్ష అవసరం లేదని రాష్ట్ర మాటల్ని కాదని కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది ఈ సంవత్సరం 23 లక్షల మంది విద్యార్థులు చదివి రాసి సేద తీరుతున్న వేళ హఠాత్తుగా నీటు పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది విద్యార్థులనుగ్ర్భాంతికి గురి చేయడమే కాకుండా ఇబ్బందులు పాలు చేసింది దేశ వ్యాప్తంగా 20 మంది విద్యార్థులు ఆత్మహత్య లు (ప్రభుత్వ హత్యలు) చేసుకున్నారు. ఈ విషయమై నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కించిత్తు పచ్చతాపం లేకుండా వ్యవహరిసు న్నది. 20వ తేదీన నిర్వహించిన నిరసన ర్యాలీపై దుర్మార్గంగా దాడి చేసింది దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము .ఇప్పటికైనా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలి కేంద్రీకృత నీటి పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి విద్యార్థులపై అక్రమంగా పెట్టిన కేసులని ఎత్తివేయాలని అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం విద్యార్థులకు ఉద్యమిస్తున్న కాక్రో జనతా పార్టీ ఉద్యమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మద్దతుగా ఉంటుందని స్పష్టం చేస్తున్నాం ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగబద్ధంగా వ్యవహ రించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పో టు రంగారావు, ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్ కే రమ కే రంగయ్య, వి కృష్ణ ఎస్ ఎల్ పద్మ ఎం అన్వేష్ కే సూర్యం చిన్న చంద్రన్న బీ ప్రభాకర్ చంద్ర అరుణ ,గడ్డం సదానందం గోకినేపల్లి వెంకటేశ్వరరావు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# మధిరలో గంజాయి, మత్తు పదార్థాలపై ముమ్మర తనిఖీలు

## డాగ్ స్క్వాడ్‌తో రంగంలోకి దిగిన పోలీసులు

**మధిర, జూలై 23 (జనంసాక్షి):**
మధిర పట్టణంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వైరా ఏసిపి సారంగపాణి నేతృత్వంలో మధిర టౌన్ సీఐ డి.రమేష్,ఎస్ఐలు కిషోర్ కుమార్, నవిత, మధిర టౌన్ పోలీసులు గురువారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు.? ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే రైల్వే స్టేషన్, బస్టాండ్, స్థానిక హోటళ్ళు, పాఠశాలల, కళాశాలల ఆవరణలో ఉన్నటువంటి పాన్ షాప్ లో చాయ్ కొట్లు, కొరియర్ సర్వీస్ స్టాక్ పాయింట్స్ అయిన అమెజాన్, ఫ్లిప్కార్ట్, తదితర ప్రాంతాలలో ప్రత్యేక డాగ్ స్క్వాడ్‌తో జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా సీఐ డి.రమేష్ మాట్లాడుతూ... మధిర పరిధిలో గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేసినా, అమ్మకాలు జరిపినా, రవాణా చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని



తెలిపారు.?ఈ తనిఖీల్లో ఖమ్మం నుంచి వచ్చిన స్పెషల్ నార్కోటిక్ డాగ్ ' పింకీ', డాగ్ హ్యాండ్లర్ రవి బృందంతో పాటు, మధిర టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గంజాయి మత్తు పదార్థాల రవాణా, విక్రయం,వినియోగ సమాచారం ఉంటే వెంటనే 8712659160, 1908 ఫోన్ నెంబర్లకి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నామ

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 23 (జనంసాక్షి)**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మీడియా కు ఒక ప్రకటన విడుదల చేసారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో, ముఖ్యంగా ఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి రంగాల్లో కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో ప్రపంచస్థాయి పెట్టుబడులను తెలంగాణకు ఆకర్షించి, హైదరాబాద్‌ను ప్రముఖ ఐటీ, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న యువ నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యలపై నిరంతరం గళమెత్తే నాయకత్వం ఆయనదని తెలియజేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదాన శిబిరాలు, మొక్కల



నాటడం, విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ, సైకిల్ పంపిణీ, నిరుపేదలకు సహాయం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను చేపట్టాలనే కేటీఆర్ ఆలోచన యువతకు స్ఫూర్తిదాయకమని వెల్లడించారు. రానున్న రోజుల్లో కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మరింత బలోపేతం కావాలని, తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు నామ తెలిపారు.

# ఘనంగా భారతీయ మజ్దూర్ సంఘ్ 72వ ఆవిర్భావ దినోత్సవం

## జిల్లా కన్వీనర్ యర్లగడ్డ రాఘవరావు చేతుల మీదుగా నూతన బియంస్ ధ్వజావిష్కరణ ? ధ్వజారోహణ

**ఖమ్మం, జూలై 23, (జనం సాక్షి) :**
భారతదేశంలో అతిపెద్ద కార్మిక సంఘమైన భారతీయ మజ్దూర్ సంఘ్ (బియంస్) 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ సమీపంలోని ఆర్ ఎ బి గెస్ట్ హౌస్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బియంస్ ఖమ్మం జిల్లా కన్వీనర్ యర్లగడ్డ రాఘవరావు నూతన భారతీయ మజ్దూర్ సంఘ్ ధ్వజాన్ని ఆవిష్కరించి, ధ్వజారోహణ నిర్వహించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి, భారతమాతకు వందనం చేసి, కార్మిక సంక్షేమం



కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ 1955 జూలై 23న స్థాపించబడిన భారతీయ మజ్దూర్ సంఘ్ గత 72 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కార్మికుల హక్కుల పరిరక్షణ, సామాజిక భద్రత, గౌరవప్రదమైన జీవనోపాధి, పారిశ్రామిక సామరస్యం కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. దేశహితం ? శ్రమికహితం ? పరిశ్రమహితం అనే మహోన్నత సిద్ధాంతాన్ని ఆచరిస్తూ దేశవ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులకు అండగా నిలిచిందన్నారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధమైన పరిష్కారాల కోసం పోరాడుతూ అనేక విజయాలు సాధించిందని పేర్కొన్నారు.
మారుతున్న పారిశ్రామిక, సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా గిగ్ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, మహిళా కార్మికులు మరియు యువ కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రతి కార్మికుడికి సామాజిక భద్రత, న్యాయమైన వేతనం, సురక్షితమైన పని వాతావరణం, గౌరవప్రదమైన జీవితం కల్పించడమే బియంస్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఖమ్మం జిల్లాలోని వివిధ రంగాల కార్మికులను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారానికి బియంస్ జిల్లా యూనిట్ మరింత చురుకుగా పనిచేస్తుందని, కార్మికుల సంక్షేమం కోసం నిరంతర ఉద్యమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బియంస్ జిల్లా సభ్యులు నారాయణ, వేణుగోపాల్, గౌతమ్, దేవేందర్, సునీల్, లక్ష్మణ్ తదితరులు అలాగే కార్యకర్తలు, వివిధ అనుబంధ కార్మిక సంఘాల ప్రతినిధులు, సభ్యులు మరియు శ్రేయోభిలాషులు హాజరై 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# బెంగళూరు సభతో బీసీల ఐక్యత చాటాలి



భువనగిరి, జూలై 23 (జనం సాక్షి)
దేశవ్యాప్తంగా నిర్వహించే జాతి జనగణనలో బీసీ కులగణనను చేపట్టాలని, బీసీల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఆగస్టు 7న బెంగళూరులో జరిగే అఖిల భారత 11వ జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు, బీపీ మండల్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న 'చలో బెంగళూరు' మహాసభ ప్రచారంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం భువనగిరి పట్టణంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహ స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, బీసీల సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కుల సాధనకు జాతి జనగణనలో బీసీ కులగణన అత్యంత అవసరమని అన్నారు. ఈ లక్ష్య సాధన కోసం నిర్వహిస్తున్న బెంగళూరు జాతీయ మహాసభకు యాదాద్రి భువనగిరి జిల్లా నలుమూలల నుంచి బీసీలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కుక్కుడుగు సోమయ్య, మాజీ పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సాబన్‌కార్ వెంకటేష్, భువనగిరి మండల అధ్యక్షుడు జిన్న మల్లేష్, కౌన్సిలర్లు పచ్చర్ల జగన్, చీమల రాజు యాదవ్, ఏలే శివ, బెండే లాల్‌రాజ్, బర్రె కరుణాకర్, భువనగిరి వెంకటరమణ, చల్లగురుగుల రఘుబాబు, సాల్వేరు ఉపేందర్, సిరికొండ శివకుమార్, కూర శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు : మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



భువనగిరి, జూలై 23 (జనంసాక్షి)
సైనిక్‌పూర్ నుంచి భువనగిరికి వచ్చే ప్రధాన మంచినీటి పైప్‌లైన్‌లో లీకేజీల మరమ్మతుల కోసం చేపట్టిన షట్‌డౌన్ పూర్తిగా సాంకేతిక అవసరమని, దీనిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం దురదృష్టకరమని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ, పైప్‌లైన్‌లోని నీరు పూర్తిగా బయటకు వెళ్లి పైపు డ్రై అయిన తర్వాతే లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేయడం సాధ్యమవుతుందని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు ఇప్పటికే స్పష్టం చేశారని తెలిపారు. షట్‌డౌన్ కారణంగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనున్న విషయాన్ని వారం రోజుల ముందుగానే 35 వార్డుల కౌన్సిలర్లు, వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలకు తెలియజేశారని పేర్కొన్నారు. అయినప్పటికీ వాస్తవాలను విస్మరించి నీటి సమస్యను రాజకీయ అస్త్రంగా మార్చి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో నీటి కొరత తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యామ్నాయ నీటి సరఫరా చర్యలు చేపట్టామని చెప్పారు. బోర్లు ఏర్పాటు చేయలేదన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని స్పష్టం చేశారు. గత పాలకవర్గాల హయాంలో మున్సిపల్ కార్మికులకు జీతాలు సకాలంలో చెల్లించలేని పరిస్థితి ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ట్రెజరీ ద్వారా జీతాల చెల్లింపును క్రమబద్ధీకరించి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిందన్నారు. హెచ్‌ఎండీఏ నిధులపై విమర్శలు చేస్తున్న నాయకులు అధికారంలో ఉన్న సమయంలో భువనగిరి అభివృద్ధికి ఆ నిధులను ఎందుకు తీసుకురాలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గత ప్రభుత్వాల ప్రణాళికా లోపాల వల్ల ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు కొంత సమయం అవసరమని, వాటిని వక్రీకరించి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించి అపోహలకు లోనుకావద్దని విజ్ఞప్తి చేశారు.

# అశ్వరావుపేట పోలీసుల స్పెషల్ డ్రైవ్





అశ్వరావుపేట జూలై 23, (జనంసాక్షి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అశ్వరావుపేట ఎస్సై టి యయాతి రాజు సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక రింగ్ సెంటర్ వద్ద నాకాబందీ నిర్వహించినారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహించి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలలో మొత్తం 256 వాహనాలను సోదా చేసి సరైన పత్రాలు లేని వారిపై జరిమానా/ చలాన్లు వేసినారు. ఇందులో 34 బైకులకు డ్రైవింగ్ లైసెన్స్ లేని,16 నెంబర్ ప్లేట్ సరిగా లేని, 7 సీటు బెల్టు ధరించని కారు డ్రైవర్ కి, ఒకరికి సెల్‌ఫోన్ డ్రైవింగ్ మరియు 78 వాహనాలకు ఫైన్ రియలైజేషన్ చేపించడం జరిగినది. సరైన పత్రాలు లేని మూడు మోటార్ సైకిల్లను డీటెయిన్ చేయడం జరిగింది. ఈ డ్రైవ్లో అశ్వరావుపేట ఎస్ హెచ్ ఓ టి యయాతిరాజు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులు ఆరుదల పంటలు సాగు చేయాలి

## ఏడీఏ తాతారావు

బూర్గంపహాడ్ జూలై 23 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో రైతులు వరి సాగును తగ్గించి కంది, పెసర, మినుము వంటి ఆరుదల పంటలు సాగు చేయాలని ఏడీఏ తాతారావు సూచించారు. గురువారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర రైతు వేదికలో కంది విత్తనాలు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వరి సాగు చేస్తున్న రైతులు నీటిని వృథా చేయకుండా అవసరమైనంత మేరకే వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నాగ వైష్ణవి, ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ కార్డులు, డీఏలు విడుదల చేయాలని పెన్షనర్ల డిమాండ్

ఖమ్మం కార్పొరేషన్, జూలై 23( జనం సాక్షి )
ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఖమ్మంలో గురువారం వందలాది మంది పెన్షనర్లు ప్రదర్శన నిర్వహించారు. హెల్త్ కార్డుల జారీ, పే రివిజన్ కమిటీ (పీఆర్సీ) నివేదిక విడుదల, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏల చెల్లింపు తదితర అంశాలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రదర్శన అనంతరం రోటరీ నగర్‌లోని రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. సుబ్బయ్య అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు. హెల్త్ కార్డుల జారీలో ఏర్పడిన లోపాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వారం రోజుల్లో హెల్త్ కార్డుల జారీకి కృషి చేస్తానని, పీఆర్సీ నివేదిక అమలు, పెండింగ్ డీఏల విడుదల కోసం కూడా ప్రభుత్వంతో చర్చిస్తున్నట్లు చెప్పారు. అవసరమైతే పెన్షనర్ల న్యాయమైన హక్కుల కోసం పోరాటంలో ముందుంటానని పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకటరెడ్డి మాట్లాడుతూ హెల్త్ కార్డ్ ట్రస్ట్ బోర్డులో సంఘానికి ప్రాతినిధ్యం కల్పించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 2024 మార్చి తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెండింగ్ ప్రయోజనాలను నెల రోజుల్లో పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.
జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వేణు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారని, గత ఆరు నెలల కార్యకలాపాల నివేదికను సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం న్యాయస్థానాల ఆదేశాలను అమలు చేయాలని, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని వెల్నెస్ సెంటర్‌ను ఆధునీకరించి పూర్తి స్థాయి వైద్యులను నియమించాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.




# ప్రజల గొంతు నొక్కే కుట్రలకు పాల్పడుతున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం

- నీట్ విద్యార్థుల ఆత్మహత్య విద్యార్థుల ఆందోళన పై నోరు మెదప పని బిజెపి ప్రభుత్వం
- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి
- బిజెపి ప్రభుత్వం పరిపాలన చేతకానితనంతో యువత విద్యార్థులకు మద్దతుగా వెళ్లిన రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం
- ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్

ఆళ్లపెల్లి జూలై 23 ( జనం సాక్షి)
మండల పరిధిలోని సెంటర్లో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ని అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం. ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్రంలో ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం పరిపాలన మొత్తం కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి వారు చెప్పిందే నడుచుకోవడం జరుగుతుందని దేశ ప్రజలను యువతను విద్యార్థులను అనుగదొక్కాలని చూస్తున్నారని కాలం ఎప్పటికీ ఒకే రోజు ఉండదని దేశ ప్రజలు యువత గర్జించే రోజులు వస్తాయని ఘాటుగా విమర్శించారు. నీట్ విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా రాహుల్ గాంధీ ర్యాలీలో పాల్గొనడానికి పోతే ప్రతిపక్ష పార్టీ జాతీయ నాయకుడిని పోలీసులు దురుసుగా ప్రవర్తించి మొహంపై కొట్టడం వల్ల రక్తమయమైందని అయినా కనికరించని పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ మీకు పోయేకాలం వచ్చింది కాబట్టే ఇలా చేస్తున్నారని విమర్శించారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రైతులు ప్రజలు యువత మాట్లాడితే ఉగ్రవాద ముద్ర వేసి అరెస్టులు చేసి అవినీతిపై గర్జించే అనేక గొంతులపై సిబిఐ ద్వారా అనగదొక్కుకుంటూ బడా వ్యాపారులకు కార్పొరేట్ సంస్థలకు పరిపాలనను చేతులో పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య,పాయం సత్యనారాయణ, ఎండి అతహర్, మండల సీనియర్ నాయకులు,కోనేటి వీరభద్ర చారి,సాయి కుమార్ గౌడ్,పాయం నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ.. రోడ్డెక్కిన కాంగ్రెస్ శ్రేణులు

## ❑కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం.. చౌరస్తాలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం..
## ❑నీట్' లీకేజీకి బాధ్యత వహిస్తూ.. ప్రధాని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్..

**చండూరు, జూలై 23 (జనంసాక్షి)** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు పలువురు ముఖ్య నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తూ చండూరు పురపాలక కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. నల్ల జెండాలు చేతబూని కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. రాహుల్ గాంధీపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, లేనిపక్షంలో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించాయి.ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ఇతర నాయకులు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను, ప్రశ్నించే స్వేచ్ఛను కాలరాస్తూ నిరంకుశ పరిపాలన సాగిస్తోందని మండిపడ్డారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ధ్యేయంగా కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం విద్యార్థులకు, రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోందని నాయకులు ధ్వజమెత్తారు. ఒకవైపు సాగునీరు, మద్దతు ధర లేక రైతాంగం అల్లాడుతుంటే.. మరోవైపు ప్రశ్నాపత్రాల లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవల జరిగిన 'నీట్' లీకేజీ వ్యవహారమే దానికి నిదర్శనం. ఒక కుటుంబం అంటూ ఉంటేనే విద్యార్థుల, యువత భవిష్యత్తుపై బాధ్యత, ఆవేదన ఉంటాయి. కుటుంబమే లేని వ్యక్తికి ఈ దేశ యువత పడే వేదన ఏం అర్థమవుతుంది?" అని విమర్శించారు. 'నీట్' పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



### భారీ ఊరేగింపు..

### దిష్టిబొమ్మ దహనం

ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు "నరేంద్ర మోదీ కేడీ", "మోడీ డౌన్ డౌన్" అంటూ.. నినాదాలతో హోరెత్తించారు. మోదీ దిష్టిబొమ్మతో చండూరు పుర వీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహించిన అనంతరం ప్రధాన చౌరస్తాలో దిష్టిబొమ్మను దహనం చేశారు. బిజెపి పదేళ్ల పాలనలో దేశ ప్రగతి పూర్తిగా మందగించిందని, కాంగ్రెస్‌తోనే దేశానికి పురోగతి లభిస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది ఉద్యోగాలను భర్తీ చేస్తోంటే, బి.ఆర్ఎస్ నాయకులు అనవసరంగా అబాండాలు మోపుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ ఛైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు మల్లేష్, వైస్ ఛైర్మన్ దశరథ, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీపై నైతిక బాధ్యత వహిస్తూ..
### కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

**చండూరు, జూలై 23 (జనంసాక్షి)** నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో, న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతపై లాఠీచార్జ్ చేయడం అత్యంత దుర్మార్గమైన, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ తీవ్రంగా ఖండించారు,పరీక్షా వ్యవస్థను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం, పేపర్ లీకేజీలను అరికట్టడంలో విఫలమై, ఇప్పుడు న్యాయం కోరుతున్న విద్యార్థుల గొంతును లాఠీలతో అణచివేయాలని చూడడం సిగ్గుచేటని అన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టి, బాధితులైన విద్యార్థులనే పోలీసులు కొట్టడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని విమర్శించారు,దేశ భవిష్యత్తైన యువత ప్రశ్నలు అడిగితే సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం, వారిపై బలప్రయోగం చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును అణచివేయడానికి చేసే ప్రతి ప్రయత్నాన్ని దేశ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించారు,నీట్ పేపర్ లీకేజీకి బాధ్యులైన వారిపై వేగవంతమైన, పారదర్శక విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, లాఠీచార్జ్‌కి బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కొమ్ము గణేష్ డిమాండ్,చేశారు,విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచివేయడం కాకుండా, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే నిర్ణయాలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.పేపర్ లీక్ చేసిన వారిపై కాదు... న్యాయం కోరిన విద్యార్థులపై లాఠీలు ఎత్తడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం" అని కొమ్ము గణేష్ మండిపడ్డారు.



## రామన్నపేట సిఐగా బాధ్యతలు చేపట్టిన రవి

**రామన్నపేట, జూలై 23 (జనంసాక్షి):** రామన్నపేట సర్కిల్ నూతన సీఐగా మొలుగూరి రవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన జడ్చర్ల డీటీసీ నుండి రావన్నపేట సీఐగా బదిలీ అయ్యారు. కాగా ఇప్పటివరకు ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన ఎన్. వెంకటేశ్వర్లు మల్టీ జోన్ 2 కు రిపోర్ట్ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



## ఎల్‌నినో ప్రభావం తో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన

పెన్ పహాడ్, జూలై 23 (జనం సాక్షి) : మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో ఎల్‌నినో ప్రభావం తో, ప్రత్యామ్నాయ పంటల సాగుపై స్థానిక రైతులకు మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక



రూపొందించుకోవాలని సూచించారు. తక్కువ నీటితో అధిక దిగుబడిని ఇచ్చే కందులు, జొన్నలు, పెసలు, మినుములు, బొబ్బర్లు వంటి పంటలను ఆగస్టు 15లోపు సాగు చేయాలని సూచించారు. అలాగే బోరు నీటిపై ఆధారపడి వరి సాగు చేసే రైతులు తక్కువ విస్తీర్ణంలో, స్వల్పకాలిక వరి రకాలను ఎంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కోడి మురళి, గ్రామ సర్పంచ్ సైదమ్మ-లింగయ్య, రైతులు రాము, భిక్షం రెడ్డి, వెంకన్న, రాంబాబు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు...

## సూర్యాపేట మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** ఎన్నో ఏళ్లుగా సూర్యాపేట మీదుగా రైల్వే లైన్ కావాలని కలలు కంటున్న సూర్యాపేట ప్రాంత ప్రజల కలలు నిజం కావాలంటే పోరాటాలకు సిద్ధం కావాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బండారు రాజా గురువారం ఒక ప్రకటనలో అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రం వాణిజ్యపరంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని, అలాంటి తరుణంలో హైదరాబాద్ మీదుగా సూర్యాపేట నుండి విజయవాడకి వెళ్లే బుల్లెట్ ట్రైన్ ఇతర మార్గాల మీదుగా దారి మళ్లించే ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు.నేడు జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ వద్ద రైల్వే సాధన కొరకు జరుగుతున్న సంతకాల సేకరణలో పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.రైల్వే మార్గం వల్ల సూర్యాపేట జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు .ప్రత్యేక తెలంగాణ సాధన కొరకు పోరాటాలు నిర్వహించినట్లుగానే, రైల్వే లైన్ సాధన కొరకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఉద్యమించాలన్నారు.



## యాదగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ధర్నాలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట జూలై 23 (జనంసాక్షి) యాదగిరిగుట్ట పట్టణంలో రోడ్డు పై మంత్రి వర్యులు కొండ సురేఖ , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య , కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో కలసి బైటాయించి నిరసన ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత 12 ఏళ్లలో ఎన్డీఏ ఆధ్వర్యంలో దాదాపు 150 కి పైగా ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని మంత్రి ఆరోపించారు. సరైన న్యాయం జరగక ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రధాని నరేంద్ర మోదీకి కనపడకపోవడం శోచనీయమన్నారు. నేడు కోట్లాది మంది విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్న మోదీ ప్రభుత్వం స్పందించకపోవడం, బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. ప్రధాని మోదీ వెంటనే స్పందించి రద్దు చేయాలని, పారదర్శకంగా కొత్త సంస్థ ద్వారా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల డిమాండ్లు నెరవేరే వరకు కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, సీఎం



రేవంత్ రెడ్డి నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ దేవాదాయ శాఖ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును నిరసిస్తూ గురువారం యాదగిరి గుట్టలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో కలిసి మాట్లాడారు. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా క్వశ్చన్ పేపర్ల లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రిని వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, నిరుద్యోగులు తమ భవిష్యత్తు కోసం చేపట్టిన ధర్నా పై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని మంత్రి మండిపడ్డారు. లాఠీఛార్జ్ చేసి తలలు పగిలేలా, కాళ్లు చేతులు విరిగేలా కొట్టడం దారుణమన్నారు.

# ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు

## జిల్లా ఎస్పీ కె.నరసింహ



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వాహనాల రద్దీని నియంత్రిస్తూ, ట్రాఫిక్ సమస్యలను పూర్తిగా తొలగించడం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాలలో రోడ్లను స్థానిక పోలీస్ అధికారులు, ఆర్టీసీ అధికారులతో కలిసి ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల భద్రతపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సాధారణ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బస్టాండ్‌లోకి ఆర్టీసీ బస్సులు సజావుగా వచ్చి వెళ్లేలా ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. బస్టాండ్ చుట్టుపక్కల రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు రోడ్లపైకి రాకుండా, తమ పరిధిలోనే వ్యాపారాలు చేసుకోవాలని, లేనిపక్షంలో చర్యలు ఉంటాయని తెలిపారు. బస్టాండ్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా స్థానిక పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పర్యవేక్షించాలని ఆదేశించారు. పొరుగు ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు సూర్యాపేట పట్టణంలో ప్రయాణం సురక్షితంగా, సులభంగా ఉండేలా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



# అనాజిపురంలో భూమి రీ-సర్వేపై అవగాహన కార్యక్రమం

మోత్కూర్ జూలై 23 (జనంసాక్షి) అనాజిపురం గ్రామంలో చేపట్టనున్న భూమి రీ-సర్వేకు సంబంధించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొని రీ-సర్వే ప్రక్రియపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భూముల రీ-సర్వే ద్వారా భూ యజమానుల హక్కులను మరింత పకడ్బందీగా నమోదు చేయడంతో పాటు భూ వివరాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రీ-సర్వే సమయంలో భూ యజమానులు తమ భూములకు సంబంధించిన పత్రాలు, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ తదితర అవసరమైన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. సర్వే సమయంలో అధికారులు, సిబ్బందికి గ్రామ ప్రజలు సహకరించి తమ భూముల సరిహద్దులు, హక్కులకు సంబంధించిన వివరాలను స్పష్టంగా తెలియజేయాలని కోరారు. రీ-సర్వే ప్రక్రియలో భూ యజమానులు తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకుని, ఏవైనా అభ్యంతరాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు. భూముల వివరాల నమోదు ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ ఆర్ఐ, జీపీఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ వీఆర్ఏ, గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు ఎంఆర్ఓ, ఎంపీఓ తదితర అధికారులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన రైతులు, భూ యజమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రీ-సర్వేకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు. గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు కోరారు.



## విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

ఖమ్మం కార్పోరేషన్, జూలై 23 (జనంసాక్షి) నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి యువతపై విచక్షణరహితంగా దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని నేడు విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కు పివైఎల్, ఏఐవైఎఫ్,డివైఎఫ్ఐ యువజన సంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాయని. అలానే సి ఎస్ టి కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు తెలిపారు ఈ బంద్ కు విద్యార్థులు, యువకులు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, మేధావులు, యువత,ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశాయి.

విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని గురువారం రోజున ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం వామపక్ష యువజన సంఘాలు సమావేశం జరిగింది ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కుంభకోణం వలన 21 మంది అమాయక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ ఆత్మహత్యలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. విద్యార్థి సంఘాలు నిర్వహించే విద్యాసంస్థల బంద్ లో విద్యార్థులు యువత,ప్రజలు మేధావులు, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు,ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో ఎన్ వి రాకేష్ పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు , మామిళ్ళ శ్రీనాథ్ రెడ్డి, జక్కుల భరత్, మద్దోజు శ్రావణ్ కుమార్, చింతల రమేష్‌దొడ్డేటి అశోక్, మామిడాల కిరణ్ శ్రీకాంత్ ప్రణయ్ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం నీటిని ఎత్తిపోసి ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరందించాలి

సూర్యాపేట(జనంసాక్షి): రాష్ట్రంలో తీవ్రమవుతున్న సాగు, తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం నుండి గోదావరి జలాలను ఎత్తిపోసి ఎస్సారెస్పీ కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీటిని సరఫరా చేయాలని గ్రామీణ పేదల సంఘ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు ఆ సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం లేక కరువు పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. రిటైర్డ్ ఇంజనీర్లు సూచించిన ప్రకారం కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలను లిఫ్ట్ చేసి ఎస్సారెస్పీ కాలువల్లోకి విడుదల చేయడం ద్వారా సాగు, తాగునీటి ఎద్దడిని తక్షణమే పరిష్కరించవచ్చని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటడంతో రైతులు బోర్ల ద్వారా సాగు చేస్తున్నారని, కరెంటు కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని అన్నారు. పెరిగిన ఎరువుల ధరలను తగ్గించి, యూరియా బస్తాలను రైతులకు సరిపడా అందుబాటులో ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతాంగాన్ని, ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కోడి బండ్లయ్య,అనంతుల ఎల్లయ్య,పాలకూరి ఎల్లయ్య,నల్లగొండ వెంకన్న, ఎడ్ల వెంకన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేటలో రాహుల్ గాంధీ అరెస్ట్ కు నిరసన

రామన్నపేట, జూలై 23 జనంసాక్షి): నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ రామన్నపేట పట్టణ జూనియర్ కాలేజ్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పున్న జగన్మోహన్ మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఆందోళనలు చేస్తుంటే వారిపై లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్, డిసిసి కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్, డిసిసి కార్యనిర్వాహ కార్యదర్శి గుండాల నరసింహ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్,మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి, సర్పంచులు కందిమల్ల గోపాల్ రెడ్డి, మారేపల్లి మల్లారెడ్డి, వెలగపూడి జనని, మాధవి భూపాల్, ఉప సర్పంచ్ మోటె రమేష్, బత్తుల కృష్ణ గౌడ్, వనం చంద్రశేఖర్, సాల్వేర్ అశోక్, మొహమ్మద్ నాసర్, గుత్త నర్సిరెడ్డి, వెంకటేశం, పైళ్ల వెంకటరెడ్డి, పూస నరసింహ, మాదుగుల జ్యోతి, భైరబోయిన శోభ, అయ్యాదపు కవిత, కేశవ దాస్ వెంకటేశం, మహమ్మద్ అక్రమ్, గొరిగే శేఖర్, ఎండి అంజాద్, కొమ్ము శేఖర్, స్వామి, సైదాచారి, బండ అంజిరెడ్డి, కోట సుధాకర్, శంబాల వెంకన్న, పిట్టవెంకట్ రెడ్డి, గంపల రామచంద్రారెడ్డి, ఐలయ్య, కొండ శేఖర్ గౌడ్, వెంకన్న, బత్తుల నవీన్, గురజాల మహేష్ రెడ్డి, ఎండి బషీర్ దౌల, గొలుసుల ప్రసాద్, ఎండి మన్సూర్ అలీ, మహమ్మద్ రిజ్వాన్, లవణం సాయి, లెంకల ప్రవీణ్, మిర్జా ఈనయతుల్లా బేగ్, మొహమ్మద్ అజార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు ఈ నెల 27 చివరి తేదీ



మణుగూరు జూలై 23 (జనంసాక్షి): అంగన్వాడీ టీచర్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు జూలై 27 లోపు సిడిపిఓ కార్యాలయంలో అందజేయాలని సిడిపిఓ జయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మణుగూరు మండలం శ్రీ శ్రీ నగర్ లోని సిడిపిఓ కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంగన్వాడి టీచర్ల కోసం ఈనెల ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు తో పాటు రెండు సెట్ల జిరాక్స్ కాపీలపై గెజిటెడ్ సంతకం చేయించుకొని ఈ నెల 27 తేదీ లోపు సిడిపిఓ కార్యాలయంలో అందచేయాలని కోరారు. మణుగూరు మండలంలో అంగన్వాడీ టీచర్లు 24 ఉద్యోగ ఖాళీలు ఉండగా వాటి కోసం ఆన్లైన్ ద్వారా 751దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో ఇప్పటివరకు 194 మంది అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించామని ఇంకా 557 దరఖాస్తులు అందాల్సి ఉన్నాయని తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని 48, 17వ వార్డుల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నిజమైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, అవసరమైన పత్రాలతో ప్రజలు ఎస్ఐఆర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచేసుకోవాలని కోరారు. బీఎల్ఓలు, బీఎల్ఏలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే ఫారాలు నింపించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా డబుల్ ఓట్లను తొలగించే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ చేపడుతుందని పేర్కొన్నారు. ఆగస్టు 3వ తేదీ వరకు ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి పట్టణంలోని అన్ని వార్డుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, 48వ వార్డు కౌన్సిలర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, 17వ వార్డు కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాలగాని కృష్ణ, వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్, దండ అరవింద్ రెడ్డి, పిల్లల రమేష్ నాయుడు, ధర్మ నాయక్, ఖాదర్, పప్పీ, ప్రవీణ్ కుమార్, రమేష్, కృష్ణ, మల్లయ్య, మన్సూర్, నరేష్, పవన్, వీరన్న, రమేష్, వార్డు ఆఫీసర్ నాగార్జున, బీఎల్ఓలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేటను నంబర్ వన్ మున్సిపాలిటీగా
# తీర్చిదిద్దడమే లక్ష్యం

**సూర్యాపేట(జనంసాక్షి):**
సూర్యాపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శవంతమైన, నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 24వ వార్డు సీతారాంపురం ప్రాంతంలో మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా మంజూరైన 5 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. పట్టణంలోని శివారు ప్రాంతాలతో పాటు అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సూర్యాపేటను నిర్మించేందుకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడిని నివారించేందుకు దోసపహాడ్ ప్రాజెక్టును పునరుద్ధరించి, సూర్యాపేట ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం అందించే దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. సూర్యాపేట సమగ్ర అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కోరారు. అంతకుముందు చైర్‌పర్సన్‌ను వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై కాంగ్రెస్ నిరసన

**హాలియా, జూలై 23 జనం సాక్షి:**
నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు, నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు అనుముల మండల కేంద్రంలోని హాలియా సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు జరిగిన అన్యాయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి జరపడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు విమర్శించారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడం కూడా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమైన చర్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, జిల్లా నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, కుందూరు వెంకటరెడ్డి, అనుముల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్, హాలియా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పొదిల కృష్ణ, ప్రజాప్రతినిధులు, గ్రామాధికారులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మోత్కూర్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మోత్కూర్ జూలై 23 (జనంసాక్షి)**
భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, మోత్కూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, ఖంఅూ చైర్మెన్ పెల్లపూడి వెంకన్న చౌదరి, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా కార్యదర్శులు అవిశెట్టి అవిల్లమల్లు, కూరెళ్ల శ్రీరాములు, జిల్లా నాయకులు బొడ్డుపెల్లి కళ్యాణ్ చక్రవర్తి, పర్రెపటి యుగేందర్, ఎర్రవెల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న, బీసు శ్రీకాంత్, పన్నాల శ్రీ విద్యా శ్రీనివాస్ రెడ్డి, మెంట రమణ నగేష్, కుర్మిల్లా ప్రమీల రాములు, మార్కెట్ డైరెక్టర్ ఎండీ సమీర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు అన్నెపు పద్మ, యూత్ అధ్యక్షులు ఎరసానిపల్లి సందీప్, యూత్ ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, అవిశెట్టి కిరణ్, ఎడ్ల శ్రీను, కారుపోతుల శ్రీను, లెంకలా వేణు, తండా సత్తయ్య, జినుకాల కనకయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి పాలోజు శేఖరాచారి, భూషిపాక రమేష్, బండ వెంకట్ రెడ్డి, షాకీర్, నకిరేకంటి రాంనర్సయ్య, భూషిపాక నరేష్, అలకుంట్ల రాజు, బత్తిని శేఖర్, దుర్గయ్య, కన్నెబోయిన వెంకన్నతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫుడ్ స్టోరేజ్ బిల్డింగ్ శంకుస్థాపన

**నేరేడుచర్ల (జనంసాక్షి):**
మండలంలో మేడారం గ్రామంలో 30 లక్షల రూపాయలతో ఫుడ్ స్టోరేజ్ బిల్డింగ్ నేరేడుచర్ల మున్సిపాల్టీ చైర్మెన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, సర్పంచి పారేపల్లి సత్యనారాణ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి, ఎంపీఓ నాగరాజు, ఏఈ కళ్యాణ్ ,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట.రామారావు , మాజీ మున్సిపల్ చైర్మెన్ ప్రకాష్ ,మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ సురేష్ రెడ్డి, ఏపీఎం శ్రీనివాస్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా కృష్ణారావు ,ఉప సర్పంచ్ పెద్ది సైదులు , వివో అధ్యక్షులు కవిత, వివోఏ ఝాన్సీ , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు,రాములు,ముక్కంటి,రాజీవ్,రాకేష్,సురేష్,మల్లయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## చెత్త వేరు చేస్తేనే పరిశుభ్ర హాలియా : మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి

**హాలియా, జూలై 23 జనం సాక్షి :**
ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు?2026 అమలులో భాగంగా హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి తెలిపారు. ప్రతి ఇంటి నుంచి వెలువడే చెత్తను తప్పనిసరిగా తడి చెత్త, పొడి చెత్తగా ఇంటి వద్దనే వేరు చేసి మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనానికి అందించాలని ప్రజలను కోరారు. తడి చెత్తను సాధ్యమైనంత వరకు ఇంటి వద్దనే సేంద్రియ ఎరువుగా తయారు చేసి మొక్కలకు వినియోగిస్తే పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుతో పాటు పరిశుభ్రత కూడా మెరుగుపడుతుందని వివరించారు. చెత్తను మూలంలోనే వేరు చేయడం వల్ల వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ సులభమవుతుందని, పరిసరాలు పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉండేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పరిశుభ్రమైన హాలియా నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ డంపింగ్ యార్డులో సేకరించిన తడి చెత్తను శాస్త్రీయ విధానంలో ప్రాసెస్ చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువుగా తయారు చేసే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వ్యర్థాలను విలువైన వనరులుగా మార్చడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మున్సిపాలిటీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.



# ఆటో డ్రైవర్లుకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం

**కోదాడ (జనంసాక్షి );**

కోదాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. 10వ వార్డు కౌన్సిలర్ మామిడి రామారావుకేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని ప్రతి సంవత్సరం వినూత్న రీతిలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా 25 మంది ఆటో కార్మికులకు10లక్షల రూపాయలు ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. రోజూ కష్టపడి జీవనం సాగించే ఆటో డ్రైవర్ల కుటుంబాలకు అండగా నిలుస్తున్నఈ వినూత్న కార్యక్రమంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.మాజీ సర్పంచ్ అనంత్తుల సైదయ్య,కౌన్సిలర్ చంద్రశేఖర్,బత్తుల కృష్ణ, వీరబాబు,మాజీ కౌన్సిలర్ లలిత,చందు,వెంకటి, వెంకన్న, సీత్తయ్య,సిలర్, అఖిల్, మున్నా, లింగ, ఆటో యూనియన్ నాయకులు బోధల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి

**అడ్డగూడూరు/జూలై 23 (జనం సాక్షి )**



తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ (రాఎఖీ) ప్రక్రియను వేగవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్లకు (బిఎల్ఏలు) సూచించినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన చివరి తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలపై ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో నింపించి సంబంధిత అధికారులకు సమర్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటర్ల హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు.

ఇప్పటికే ఎన్యుమరేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన బీఎల్ఓలకు ప్రభాకర్ రెడ్డి అభినందనలు తెలియజేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.



# నేటి విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ కేంద్రంగా జంతర్ మంతర్ నుండి పార్లమెంట్ వరకు పార్లమెంటు మార్చ్ నిర్వహించిన విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్ ను వ్యతిరేకిస్తూ నేడు నిర్వహించబోయే ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కళాశాలల బంద్ ను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పీడీఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పీడీఎస్ యు జిల్లా కార్యదర్శి పిడమర్తి భరత్, పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, ఎన్ఎస్ యుఐ టౌన్ అధ్యక్షులు చింత నవీన్, తరుణ్,నజీర్, అన్నమాచారి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటకు బుల్లెట్ రైల్వే లైన్ సాధించే వరకు పోరాడాలి

**సూర్యాపేట (జనంసాక్షి) :**



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన శంషాబాద్ సూర్యాపేట చెన్నై బుల్లెట్ రైల్వే కారిడార్‌ను అమలు చేసే వరకు రాజకీయాలకు అతీతంగా పోరాటం కొనసాగించాలని ఎంసీపీఐయుకేంద్ర కమిటీ సభ్యుడు వరికుప్పల వెంకన్న పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో షేక్ నజీర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మిర్యాలగూడ మాజీ ఎంపీ భీమిరెడ్డి నరసింహారెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి పార్లమెంట్‌లో పోరాడి బీబీనగర్ నడికుడి రైల్వే మార్గాన్ని సాధించారని గుర్తు చేశారు.అలాగే శ్రీరాంసాగర్ రెండో దశ కాలువ కోసం కూడా కృషి చేశారని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అనేక మంది రైల్వే మంత్రులు, ఎంపీలు మారినా సూర్యాపేటకు రైల్వే లైన్ సాధించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన శంషాబాద్ సూర్యాపేట చెన్నై రైల్వే కారిడార్‌ను అమలు చేసి, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సూర్యాపేటకు బుల్లెట్ రైల్వే లైన్ వచ్చే వరకు ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు ఏపూరి సోమన్న, శ్రీనివాస్, నలుగురి రమేష్, కందుకూరి మహేష్, వేముల పెదనర్సయ్య, బచ్చు కోటయ్య, మోరపాక ఉగ్రయ్య, లింగంపల్లి రాజు, ఓంకార్, శ్రీరామోజు ఉమేష్, వైభవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టుపై గుర్రంపోడులో కాంగ్రెస్ ఆందోళన

## నీట్ పరీక్ష అక్రమాలపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ధర్నా

**గుర్రంపోడు, జూలై 23: (జనంసాక్షి)**



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ, దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలో చోటుచేసుకున్న అక్రమాలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ శాంతియుత ధర్నాలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీపై రాజకీయ కక్షసాధింపు చర్యలలో భాగంగానే అరెస్టు జరిగిందని ఆరోపించారు. ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న రాహుల్ గాంధీ ఆదరణను తట్టుకోలేక కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని మండిపడ్డారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు ఎంత చేసినా కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు గాలి రవికుమార్, మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి, చనమల్ల యాదవ రెడ్డి, కుప్ప అమరేందర్, మేడి వెంకన్న, మాజీ మండల ప్రాదేశిక సభ్యుడు ఆవుల వెంకన్న, వలిశెట్టి మధు, సర్పంచులు మారపాక శంకర్, మారపాక నరేందర్, వెలగపూడి రాంబాబురావు, గుండెబోయిన కిరణ్ కుమార్, మేకల సత్యనారాయణ, దాసరి సైదులు, కస్తూరి సురేష్, పందుల రమేష్, కొత్త రమేష్, కన్నెబోయిన సత్తయ్య, దాస శంకర్, గడ్డం హనుమాన్ రెడ్డి, వెలుగు యాదయ్య, శివర్ల శేఖర్, కొండమీది వెంకటయ్య, ఎడ్ల నరేష్, అయితగోని వెంకటయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ విభాగాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# స్వీయ సంరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం

- స్వీయ సంరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం గుండె జబ్బులు, పక్షవాతం నివారణకు ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవాలి
- అత్యవసర పరిస్థితుల్లో వెంటనే నూట ఎనిమిదికి సమాచారం ఇవ్వడం కూడా స్వీయ సంరక్షణలో భాగమే

**గుర్రంపోడు జూలై 23 (జనంసాక్షి)**

అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రీన్ హెల్త్ సర్వీసెస్ విడుదల చేసిన మీడియా ప్రకటనలో ప్రజలు తమ ఆరోగ్యాన్ని తామే కాపాడుకునే అలవాటు పెంపొందించుకోవాలని తెలంగాణ నూట ఎనిమిది కార్యనిర్వాహక అధికారి బి. సుధాకర్ సూచించారు. రోజులో ఇరవై నాలుగు గంటలు, వారంలో ఏడు రోజులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపడమే స్వీయ సంరక్షణ లక్ష్యమని పేర్కొన్నారు.తెలంగాణలో ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని వెల్లడించారు. ఈ కాలంలో ఛాతీ నొప్పితో మొత్తం పదిహేడు వేల తొమ్మిది వందల నలభై మంది నూట ఎనిమిది సేవలను ఆశ్రయించగా, ముప్పై నుంచి నలభై సంవత్సరాల వయస్సు గల వారిలో కూడా గుండె జబ్బులు పెరుగుతున్నాయని తెలిపారు.గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ కనీసం ముప్పై నిమిషాలు నడవడం, పొగాకు మరియు మద్యానికి దూరంగా ఉండడం, మూడు నెలలకు ఒకసారి రక్తపోటు పరీక్ష చేయించుకోవడం, ప్రతిరోజూ పది నిమిషాలు ధ్యానం చేయడం వంటి అలవాట్లు పాటించాలని సూచించారు.

అదేవిధంగా గత ఆరు నెలల్లో రాష్ట్రంలో ఐదు వేల ఇరవై ఐదు పక్షవాతం కేసులు నమోదయ్యాయని, రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచడం ద్వారా పక్షవాతం ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు.స్వీయ సంరక్షణ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి, రోజువారీ పనితీరు మరియు ఉత్పాదకత పెరుగుతుందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వెంటనే నూట ఎనిమిది అత్యవసర సేవలకు ఫోన్ చేయడం కూడా స్వీయ సంరక్షణలో భాగమేనని తెలిపారు.”మన ఆరోగ్యం మన బాధ్యత. ఆరోగ్యకరమైన జీవనశైలిని ఈరోజే ప్రారంభిద్దాం” అని బి. సుధాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు.





## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ, బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట టెంపుల్ జూలై 23 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన వరుణ యాగం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు వేదమంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో వారు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనం మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు లడ్డు ప్రసాదాన్ని అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### దాతలు సహకారంతో సిమెంట్ బల్లాలు ఏర్పాటు



నేరేడుచర్ల (జనంసాక్షి ): మున్సిపాలిటీలోని ఏడో వార్డు ఎనిమిదో వార్డులో 10 సిమెంట్ బల్లాలను 28 వేల రూపాయలు విలువ గల సిమెంట్ బల్లాలను ప్రధాన కూడలిలో జనాలు కూర్చోవడానికి సౌకర్యంగా ఉండాలని ఏడవ వార్డు కౌన్సిలర్ వాస జ్యోతి శేఖర్ సహకారంతో కొప్పుల సర్వయ్య మాజీ సర్పంచ్ జ్ఞాపకార్థము వారి కుటుంబ సభ్యులు మరియు ముడుసు సతీష్ ఫోటో గ్రాఫర్ , పొగబత్తిని శేఖర్ తండ్రి, పోకబత్తిని లక్ష్మయ్య జ్ఞాపకార్థము వీరందరి ఆర్థిక సహకారంతో ఏడు, ఎనిమిది వార్డులలో బల్లాలను మూడవ విడత 10 సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశారు.

## 46వ డివిజన్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం: కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం , జులై 23 (జనంసాక్షి)**
ఖమ్మం నగరంలోని 46వ డివిజన్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు, మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ, ూఎఖీ ఖమ్మం నియోజకవర్గ ఇన్‌చార్జి కమర్తపు మురళి, ఖమ్మం అర్బన్ డీసీసీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, ఏ-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్, మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వనమా మంగమ్మకు రూ.47,000, నిమ్మల భానుమతికి రూ.39,500, నక్కా హైమావతికి రూ.60,000, గుమ్మల నాగలక్ష్మికి రూ.27,000, సింగరాజు శైలజకు రూ.18,500, మోటె ముత్తమ్మకు రూ.60,000 చొప్పున మొత్తం రూ.2,52,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో అర్హులైన లబ్ధిదారులకు వేగంగా సహాయం అందుతోందని పేర్కొన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ నిజమైన వరమని, ఆపద సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని వారు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఖమ్మం నగరంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నగర కాంగ్రెస్ కార్యదర్శి దేవర వెంకన్న, నాయకులు దయ్యాల నాగేశ్వరరావు, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, గోనెల రవిశంకర్, ఎమ్మే రామకృష్ణ, చల్లా రమేష్, మన్నె హరికృష్ణ, చల్లా సైదులు, మీర్జా అజీజుల్లా బేగ్, సెల్వం జ్ఞానేశ్వర్, షేక్ మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న కేంద్ర వైఖరి

### ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్




**కొండమల్లేపల్లి, జులై 23 (జనంసాక్షి):**
ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఢిల్లీలో నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న వారికి మద్దతుగా ఎన్టిఏను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాల ఆశలను మోస్తున్న నీట్ 2026 పరీక్ష మరోసారి అవినీతి, నిర్లక్ష్యం, కోచింగ్ మాఫియా అధికార యంత్రాంగం కుమ్మక్కు కారణంగా విద్యార్థుల శాపంగా మారిందని అన్నారు. నీట్ పరీక్షను పారదర్శకంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని నీట్ 2026 పరీక్షలో పేపర్ లీకేజీ భారీ అక్రమాలు వెలుగులోకి రావడం మోడీ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నేడు అంధకారంలో పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో జరిగిన పేపర్ లీక్ ఘటనపై అప్పట్లోనే కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే నేడు ఇంత పెద్ద స్కాండల్ పునరావృతమైందని పరీక్షా వ్యవస్థను కేంద్రం కోచింగ్ మాఫియాకు, కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టిందని ఆరోపించారు. ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీను రద్దు చేసి పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. నీట్ 2026 పరీక్షను వెంటనే రద్దు చేసి ఎటువంటి అదనపు ఫీజులు లేకుండా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయ విచారణ జరిపి పారదర్శకంగా మళ్లీ నిర్వహించాలని కోరారు. లీకేజీకి కారణమైన అధికారులు, మధ్యవర్తులు, కోచింగ్ మాఫియాను వెంటనే అరెస్ట్ చేయాలని, నష్టపోయిన విద్యార్థులకు మానసిక, ఆర్థిక పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు తమ స్వంత ప్రవేశ పరీక్షలు నిర్వహించుకునే హక్కును కల్పించాలని విద్యను కార్పొరేట్ వ్యాపారంగా మార్చే విధానాలను ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు. దేశ యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సభవత్ వినోద్, రామావత్ రాజేష్, నేతల్లా జయరాం, కుంటి గొర్ల మహేష్, సుధాకర్, పరమేష్, మనోహర్, యశ్వంత్, అంజలి, శృతి, అనిత, శ్వేతా, అశ్వితా, శిరీష, అనురాధ, అంకిత, ఆంజనేయులు, మహేందర్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి ఉత్తమ్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ సహాయ సహకారాలతో ప్రగతి పనులు

### మున్సిపల్ కౌన్సిలర్ కోలా ఉదయభానుఉపేందర్

**హుజూర్ నగర్, జూలై 23 (జనంసాక్షి):**
పట్టణంలోని గోవిందాపురంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ల సహాయ సహకారంతో ప్రగతి పనులు చేపట్టినట్లు మున్సిపల్ ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ కోలా ఉదయభానుఉపేందర్ తెలిపారు. గురువారం పట్టణంలోని గోవిందాపురంలోని ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ గోవిందాపురం ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు సంబంధించి ఫ్లోరింగ్, కిటికీలు, డోర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ సహాయ సహకారంతో త్వరలోనే కమ్యూనిటీ హాల్లో కరెంటు వైరింగ్, భవనానికి కలర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కమ్యూనిటీ హాలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోలా నాగేశ్వరరావు, పాలడుగు ధనుంజయ, గొట్టెముక్కుల రాములు, పాశం కోటమ్మ, పోతుల జ్ఞానయ్య, బండ్ల నాగయ్య, ప్రసంగి, జట్టి పృథ్వి, వెంకట నర్సు, పసుపులేటి నరసిహరావు, ఉపేందర్ రెడ్డి దగ్గుపాటి శాంతరాజ్యం పాల్గొన్నారు.

# అధికార భాషా డైరెక్టర్ డాక్టర్ రామచంద్ర రమేష్ ఆర్యకు డాక్టర్ భట్టు వెంకన్న చౌహాన్ ఘన సన్మానం



- డాక్టర్ భట్టు వెంకన్న చౌహాన్, డాక్టర్ భట్టు నాగేశ్వరరావు చౌహాన్‌ల కృషితో
- భాట్ (భట్టు), ఢాడి,సనార్, ఢాల్యా,నావి, డప్డియా, రంగారియా బంజారాల చారిత్రక సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు
- పలువురు సాహితీ వేత్తలు,పరిశోధకుల ప్రశంసలు

**కామేపల్లి,జూలై 24 (జనంసాక్షి):**
భారత దేశ చరిత్రలో గిరిజన చరిత్ర, బంజారా సంస్కృతి పరిరక్షణలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ (ఏ ఐ బి ఎస్ ఎస్) జాతీయ అధ్యక్షులు,మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ మార్గదర్శకత్వంలో ఆ సంస్థ జాతీయ కోశాధికారి డాక్టర్ భట్టు వెంకన్న చౌహాన్,ఎం.ఏ. ఎం.ఏ.(ఎల్ ) డాక్టర్ భట్టు నాగేశ్వరరావు చౌహాన్ సమర్పించిన వినతిని సానుకూలంగా పరిశీలించిన సంస్కృతి మంత్రాలయము, భారత ప్రభుత్వము అధికార భాషా డైరెక్టర్ డాక్టర్ రామచంద్ర రమేష్ ఆర్య కు సాహిత్య అకాడమీ ప్రచురించిన బంజారా సంస్కృతి గ్రంథంలో భాట్ (భట్టు) ఢాడి, సనార్,ఢాల్యా, నావి,డప్డియా, రంగారియా బంజారాల చరిత్ర, వంశపారంపర్య సేవలు, సాంస్కృతిక వారసత్వం సామాజిక విశిష్టతలను సమగ్రంగా పొందుపరచడం విశేష ఆదరణ పొందుతోంది.

బంజార
సంస్కృతి గ్రంథంలోని 38,39 పేజీలలో భాట్ (భట్టు) బంజారాలు చోగోత్ చౌహాన్, బార గోత్ పమార్, సతాయిస్ పాడ్ భూక్య,భావన్ పాడ్ వడ్తీయ వంటి బంజారా వంశ సంప్రదాయాలతో చారిత్రకంగా అనుబంధం కలిగి ఉన్నట్లు స్పష్టంగా పేర్కొనబడింది.అంతే కాకుండా,నాటి నుండి నేటి వరకు బంజారా సమాజం లో కొనసాగుతున్న పరస్పర వివాహ బంధాలు,పండుగ ల నిర్వహణ,భాష, వేషధారణ, ఆచారాలు,సంప్రదా యాలు,సామాజిక జీవన విధానం,వివాహ వ్యవస్థ వంటి అంశాలు నిరంతరా యంగా కొనసాగుతున్నా యని ఆధారాలతో వివరించడం సమాజంలో సానుకూల పరిణామాలకు సంకేతమని పలువురు సాహితీ వేత్తలు,పరిశోధకు లు డాక్టర్ రామచంద్ర రమేష్ ఆర్యను అభినం దించారు. అదేవిధంగా,బంజారా సమాజంలో వంశావళి పరిరక్షణ, జానపద కళల సంరక్షణ,సామాజిక వ్యవహారాల నిర్వహణ,చారిత్రక సంఘటనల పరిరక్షణలో భాట్ (భట్టు),ఢాడి, సనార్,ఢాల్యా, నావి,డప్డియా, రంగారియా వర్గాలు పోషించిన కీలక పాత్రను చారిత్రక, సాహిత్య ఆధారాలతో వివరించడం గమనార్హమని పేర్కొన్నారు. భావితరాలకు బంజారా చరిత్రను మౌఖిక సంప్రదాయా ల ద్వారా అందించడం, వంశవృక్షాలను భద్రపరచడం, జానపద సాహిత్యాన్ని సంరక్షించడం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడం వంటి అంశాలలో ఈ వర్గాల సేవలు బంజారా సమాజ చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించు కున్నాయని గ్రంథంలో పొందుపరచడం ద్వారా వారి చారిత్రక సేవలకు జాతీయ స్థాయిలో లభించిన గుర్తింపు మరింత సార్థకమైందని వారు అభి ప్రాయపడ్డారు.ఈ సందర్భంగా డాక్టర్ భట్టు వెంకన్న చౌహాన్ మాట్లాడుతూ బంజారా సంస్కృతి గ్రంథం ద్వారా బంజారా సమాజంలోని పలు వంశాల చరిత్రను, వారి సాంస్కృతిక సేవలను లిఖితపూర్వకంగా నమోదు చేసి,దేశ వ్యాప్తంగా సాంస్కృతిక చైతన్యాన్ని వ్యాప్తి చేసిన డాక్టర్ రామచంద్ర రమేష్ ఆర్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజన సమాజాల చరిత్రను శాస్త్రీయ దృక్పథంతో పరిశో ధించి,సాహిత్య రూపంలో సమాజానికి అందించడంలో సాహిత్య అకాడమీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ రామచంద్ర రమేష్ ఆర్యను శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన చేతుల మీదుగా బంజారా సంస్కృతి గ్రంథాన్ని గౌరవప్రదంగా స్వీకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ భట్టు నాగేశ్వరరావు చౌహాన్ మాట్లాడుతూ భాట్ (భట్టు),ఢాడి, సనార్,ఢాల్యా, నావి,డప్డియా, రంగారియా బంజారాల చారిత్రక సేవలు, వంశపారంపర్య వారసత్వం, జానపద సాహిత్య సంపద సాంస్కృతిక విశిష్టతలను జాతీయ స్థాయిలో శాశ్వతంగా పత్రబద్ధం చేయడం ద్వారా భావితరాలకు అమూల్యమైన చారిత్రక ఆధార గ్రంథాన్ని అందించిన ఘనత డాక్టర్ రామచంద్ర రమేష్ ఆర్యకే దక్కుతుం దని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సాహితీవేత్తలు, పరిశోధకులు,బంజారా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, బంజారా సంస్కృతి గ్రంథంలో ఈ వర్గాల చరిత్రను చేర్చడం బంజారా సమాజ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని,ఇది సమాజంలో సాంస్కృతిక ఆత్మవిశ్వా సాన్ని పెంపొందించడంతో పాటు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అదే విధంగా భట్టు సోదరులు డాక్టర్ భట్టు వెంకన్న చౌహాన్,డాక్టర్ భట్టు నాగేశ్వరరావు చౌహాన్‌లు పల్లె తండాల నుండి దేశ రాజధాని ఢిల్లీ వరకు బంజారా జాతి ఐక్యత, చారిత్రక వారసత్వ పరిరక్షణ,సామాజిక చైతన్యం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.వారి సేవలను బంజారా సమాజం చిరకాలం గుర్తుంచుకోవాలని, అదే విధంగా గిరిజన చరిత్రను శాస్త్రీయ ఆధారాలతో సమాజానికి అందించిన డాక్టర్ రామచంద్ర రమేష్ ఆర్య సేవలు కూడా చిరస్మరణీయమని పేర్కొన్నారు.బంజారా చరిత్ర, సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు అంకితమైన బంజారా సంస్కృతి గ్రంథం భారతీయ గిరిజన సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచే విలువైన అక్షర సంపదగా నిలుస్తుందని పలువురు తదితరులు అభిప్రాయ పడ్డారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టీజేఏ ముందుండాలి: తుంబూరి దయాకర్ రెడ్డి

- ఖమ్మంలో ఘనంగా తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకలు
- పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసిన క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్
- పలు చోట్ల పండ్ల పంపిణీ, సామాజిక సేవా కార్యక్రమాలు




**ఖమ్మం, (జనంసాక్షి):**
జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారంలో తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం లో టి జే ఎ జిల్లా అధ్యక్షులు 'జి.నాగాస్వామి ఆధ్వర్యంలో టీజేఏ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోసం, ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు జర్నలిస్టులు అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో నాల్గో స్తంభమైన మీడియా రంగానికి, అందులో పనిచేసే జర్నలిస్టులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం టీజేఏ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. వివిధ ప్రాంతాల్లో ఘనంగా వేడుకలు:

**ఎస్బీఐ కాలేజీలో కేక్ కటింగ్**
నగరంలోని ఎస్బీఐ కాలేజీలో టీజేఏ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. కాలేజీ చైర్మన్ ఆర్.జె.సి. కృష్ణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమక్షంలో కేక్ కట్ చేసి, శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శకులుగా జర్నలిస్టులు నిలుస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం టీజేఏ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంలో సంఘం మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ**
వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో టీజేఏ నాయకులు రోగు లకు పండ్లను పంపిణీ చేశారు. రోగుల పట్ల మానవత్వంతో వ్యవహరించి వారికి పండ్లు అందించడం అభినందనీయమని ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి.

**వృద్ధాశ్రమంలో ప్రేమ పూర్వక సేవలు**
పాండురంగాపురంలోని జీసస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమవాసుల మధ్య వార్షికోత్సవాన్ని జరుపుకోవడం, వారి క్షేమాన్ని పంచుకోవడం అందరినీ ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా అధ్యక్షుడు అక్రిడేషన్ కమిటీ మెంబర్ జి నాగస్వామి టీజేఏ జిల్లా నాయకులు మతి రామకృష్ణ( విజయ క్రాంతి) సాయంకాలం రాంబాబు మణికుమార్ సయ్యద్ ఖాసిం ( అక్షిత దినపత్రిక ) వాసం రాజేంద్రప్రసాద్( క్రైమ్ మిర్రర్) తాళ్లపల్లి అశోక్ ( యువ గళం) సంపత్ (సంచలన వార్త) దోమల కిరణ్ మధ్యలో చిన్ని పగిడిపల్లి రవి కిరణ్ బోడబట్ల సతీష్ గంజి బ్రహ్మం పామర్తి నాగేశ్వరరావు మల్లె బోయిన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాల్లో తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా, నగర నాయకులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సీనియర్ జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు, కెమెరామెన్లు మరియు ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.



# ఆర్జెడి ఆఫీస్ ను వరంగల్ కు తరలించండి

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 23 ( జనంసాక్షి )**
తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యాపకులు స్థానిక పిఆర్టియు భవన్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డిని కలిసి కళాశాల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జెడి) ఆఫీసును వరంగల్ కు తరలించాలని కోరారు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి చేసిన కృషికి టి.జి.సి.జి.టి.ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారని వివరించారు. తమకు ఇకముందు కూడా ఇదే సహకారాన్ని అందించాలని కోరారు, పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల విద్య ఆర్జెడి కార్యాలయం వరంగల్ కు మార్చుటకు పూర్తి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఏం.ఎల్.సి. పింగలి శ్రీపాల్ రెడ్డిని అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సూరంపల్లి రాంబాబు, డా.పి విజయ్ కుమార్, డా. బి శ్రీనివాస్, డా. కే కార్తీక్, డా. సుజిత్ రెడ్డి, పల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లీక్‌పై నిరసన



**ఖమ్మం, (జనంసాక్షి) :**
నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనతో పాటు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించి విచక్షణారహితంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ ఖమ్మంలో అన్ని విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఐయూఎంఎల్ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజిబాబా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ బాషా పాల్గొని విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా షేక్ సయ్యద్ బాషా మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీక్‌తో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

# అక్రమాలను అరెస్టులతో దాచలేరు..

## విద్యార్థుల వైపు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది - ఎమ్మెల్యే జారే




**దమ్మపేట జులై 23 (జనంసాక్షి):** దమ్మపేట మండల కేంద్రం వద్ద ప్రశ్నాపత్రాల లీకేజీలపై న్యాయమైన శాంతి యుత ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం ప్రదర్శించిన అమానుష వైఖరిని నిరసిస్తూ నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పోటీ పరీక్షల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ప్రశ్నాపత్రాల లీకేజీలతో కోట్లాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంద న్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడం, వారి గొంతును అణచివేసే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విలువలకు తీవ్ర విరుద్ధమని మండిపడ్డారు. అక్రమాలను ప్రశ్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ దమ్మపేట వైయస్సార్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. నిజాలను అరెస్టులతో దాచలేరని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రజాస్వామ్య రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, టౌన్ అధ్యక్షులు చిట్టిబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సత్య ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి,మహిళ బి బ్లాక్ అధ్యక్షులు సున్నం లక్ష్మి, సీనియర్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, రావు గంగాధర్,కేవీ సత్య నారాయణ, వాసం శ్రీను, సాయిల నరసింహారావు, రమేష్ నాయుడు, షేక్ రఫీ,గోపి, సర్పంచ్ లు భూషణం, శ్రీనివాసరావు,



## సులానగర్‌లో ఘనంగా ముత్యాలమ్మ బోనాల జాతర

### భారీగా కదిలిన మహిళలు, యువతులు

**టేకులపల్లి, జూలై 23 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సులానగర్ లో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గురువారం ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి డిజె సౌండ్ ల మధ్యన బోనాలు ఎత్తుకొని మహిళలు,యువతులు భారీగా తరలి వెళ్లారు. గ్రామంలోని ప్రధాన రహదారి నుండి బోనాలు ఎత్తుకొని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి, బొడ్రాయి వద్దకు బోనాల జాతర అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామ ఊరు చివరన గల ముత్యాలమ్మ తల్లి ఆలయానికి బోనాలతో వెళ్లి నైవేద్యాన్ని సమర్పిస్తూ గ్రామమంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో తులతూగాలని, గ్రామంలోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కుకున్నారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయారు. బోనాల జాతర తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ గ్రామ ప్రజల్లో ఐక్యతను, భక్తి భావాన్ని మరింత పెంపొందించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుగులోతు లక్ష్మనాయక్, గ్రామ పెద్దలు బానోతు హనుమ నాయక్, వజ్జ బాబు, పూనెం సమ్మయ్య,గుండా రవీందర్ రెడ్డి, బానోతు లకు పతి, బోడ రమేష్ నాయక్, గుగులోతు బద్రు నాయక్, కేలోత్ రామ్ కుమార్ లు మాట్లాడుతూ ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో శాంతి, సుభిక్షం నెలకొని ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏడాది ఇదే భక్తిశ్రద్ధలతో బోనాల జాతరను నిర్వహించడం గ్రామానికి ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు.

## హైవేపై పోలీసుల ముమ్మర వాహన తనిఖీలు

### పత్రాలు లేని వాహనాలకు చలానాలు..

### ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచన




**అన్నపురెడ్డిపల్లి, జూలై 23 (జనం సాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎర్రగుంట జాతీయ రహదారిపై గురువారం ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్సై విజయ్ సింహారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీల్లో వాహనాల పత్రాలు, నెంబర్ ప్లేట్లు, డ్రైవింగ్ లైసెన్స్లు, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.నేరాల నియంత్రణ, రోడ్డు భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ చేపట్టిన ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై మోటారు వాహన చట్టం ప్రకారం చలానాలు విధించారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ సింహారెడ్డి మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు ప్రయాణ సమయంలో అవసరమైన అన్ని ధృవపత్రాలను వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంతో పాటు వేగ నియంత్రణ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఒకే ఈతలో రెండు లేగదూడలను ఈనిన గేద

**పెనుబల్లి జూలై 23 (జనంసాక్షి)** పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన ఆవుల నర్సిరెడ్డి ఇంట కృత్రిమ గర్భధారణ ద్వారా సూదిమోసిన గేదపడ్డ గురువారం ఒకే ఈతలో రెండులేగ దూడలను ఈనింది, తమ గేద కవల దూడలను ఈని ఒకేసారి రెండు దూడలకు పాలు ఇవ్వడంతో రైతు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మండల పశు వైద్యాధికారి డాక్టర్.కె సాయి సుమంత్ తన వైద్య బృందం జేవిటి కీర్తి, వి ఏ సురేష్, ఎస్ కే కాసిం, కె రాజరత్నం తొ కవలు దూడలను పరిశీలించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు రైతుకు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి సుమంత్ రైతుకు మినరల్ మిక్చర్ అందించి కవలదూడల పెంపకం గురించి తగు జాగ్రత్తలు సూచనలు అందజేశారు.

## దమ్మపేట తహసీల్దార్ చేత అవినీతి నిరోధక పోస్టర్ ఆవిష్కరణ



**దమ్మపేట జూలై 23(జనం సాక్షి):** దమ్మపేట మండల రెవెన్యూ కార్యాలయం లో నూతన తహసీల్దార్ మద్దినేని మురళి అవినీతి నిరోధక అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పోస్టర్‌ను కార్యాలయం వెలుపల గోడపై ఏర్పాటు చేసి ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం,నిజాయితీతో కూడిన పరిపాలనకు ప్రతి ఉద్యోగి కట్టుబడి ఉండాలని సూచించారు.ప్రభుత్వ సేవలు పొందేందుకు ఎవరూ మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ఎవరైనా లంచం కోరినా లేదా అవినీతికి పాల్పడినా సంబంధిత అధికారులకు లేదా అవినీతి నిరోధక శాఖకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.అవినీతిని నిర్మూలించడం ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో అవినీతి నిరోధక చట్టాలపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ సేవల్లో పారదర్శకతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ పోస్టర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులుగా దుగ్గారపు వీరభద్రం



**టేకులపల్లి,జూలై 23(జనంసాక్షి):** ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా టేకులపల్లి మండలానికి చెందిన దుగ్గారపు వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ), ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీని పాల్వంచ పట్టణంలో గురువారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించారు. నూతన జిల్లా కమిటీ అధ్యక్షులుగాదుగ్గారపు వీరభద్రం,ఉపాధ్యక్షులు చింత వెంకటేశ్వర్లు,ఈసం కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా వజ్జ ఎర్రయ్య, కార్యదర్శులుగా సూర్నబాక రామారావు, మోకాళ్ల కన్నయ్య, జోగ గోవర్ధన్, సుతారి వెంకన్న,సహాయ కార్యదర్శిగా ఇమ్మడి నాగేశ్వరరావు,కోశాధికారిగా పూనెం వెంకటేశ్వర్లు,ప్రచార కార్యదర్శులుగా కుంజా కుమార్, ఈసం లక్ష్మయ్య, కల్తి మల్లయ్య, ఈసం సాంబయ్య, వరస పుల్లయ్య, పడిగ నారాయణ, పెనక మంగయ్య, కంగల కాంతారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపిడి వెంకటేశ్వర్లు, పూనెం బాలకృష్ణ, వట్టం కన్నయ్య, రాష్ట్ర కార్యదర్శి వరస శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి తంగెళ్ల వీరభద్రం పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.సమావేశంలో ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. 1. ఆగస్టు 6న తుడుం దెబ్బ ఆవిర్భావదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి. 2. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని మూడు సంఘాల ఆధ్వర్యం లో నిరసన దినంగా పాటించాలి. 3. ఆగస్టు 10నుండి ఆగస్టు 30 వరకు అన్ని మండల కమిటీల నిర్మాణా న్ని పూర్తి చేయాలి. 4. తుడుం దెబ్బ అనుబంధ సంఘాలైన ఇచిఅం, ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో ఆగస్టు 17న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల తహసీల్దార్లకు ఆదివాసీల సమస్యలపై వినతి పత్రాలు సమర్పించాలి. 5. ఆగస్టు 22 నుండి సెప్టెంబర్ 5 వరకు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు సమర్పించడంతో పాటు, సంబంధిత ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులకు సమర్పించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### - డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్

**భద్రాచలం జూలై 23 (జనంసాక్షి)** భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న అతిథి ఆధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు ఉన్నవారు అర్హులని, ఎస్సీ, ఎస్టీ వారికి పీజీలో 50 శాతం మార్కులు ఉన్నవారు అర్హులని, పీహెచ్‌డీ, నెట్, స్లాట్, సెట్, బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. వృక్షశాస్త్రం-01, సెరికల్చర్-01, జువాలజీ-01, రాజనీతి శాస్త్రం-01, ఎకనామిక్స్.-01, కామర్స్.-03, ఇంగ్లీష్.-02, కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్-02లో ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారంలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 25వ తేదీ సాయంత్రం వరకు అందజేసి, 27న కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర ఆర్ట్స్ ఽ సైన్స్ కళాశాల (ప్రభుత్వ) కొత్తగూడెంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూ కు హాజరుకావాలని ఆయన కోరారు.